



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఖమ్మం భద్రాద్రి కొత్తగూడెం

గురువారం 29, మే, 2025





## రూ 4 కోట్ల 15 లక్షల విలువ చేసే

# గంజాయి స్వాధీనం

జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్)- సినీ ఫక్కి తరహాలో ప్రభుత్వ నిషేధిత గంజాయిని కంటైనర్ లో అక్రమంగా తరలిస్తున్న నిందితులను మంగళవారం సాయంత్రం జూలూరుపాడు పోలీసులు, సిసిఎస్ సంయుక్తంగా పట్టుకున్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ బుధవారం జూలూరుపాడు పోలీస్ స్టేషన్ లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి వివరాలను వెల్లడించారు. నిషేధిత గంజాయిని హెచ్ఆర్ 55 ఏహెచ్ 7375 నంబరు గల ఐచర్ కంటైనర్ వ్యాన్ లో కొందరు అక్రమంగా తరలిస్తున్నారని నమ్మదగిన సమాచారంతో మండలంలోని పడమటి నర్సాపురం వద్ద వాహన తనిఖీల్లో కంటైనర్‌ను అదుపులోకి తీసుకోవడం జరిగిందని, కంటైనర్‌లో ప్రత్యేకంగా ఒక అర(గది) తయారు చేసి అందులో 8 క్వింటాళ్ల 30 న్నర కేజీ నిషేధిత గంజాయిని ప్యాక్ చేసి తరలిస్తున్న గంజాయిని స్వాధీనం చేసుకోవడం జరిగింని తెలిపారు.

- కంటైనర్ లో ప్రత్యేక అరలో 830 కేజీల అక్రమ రవాణా
- ఇద్దరు నిందితుల అరెస్ట్.... 7 పరారీ
- గంజాయి అక్రమ రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు ఎస్పీ రోహిత్ రాజ్
- జూలూరుపాడు పోలీస్, సీసీఎస్ సిబ్బందిని అభినందించిన ఎస్పీ



## ప్రభుత్వ ఆసుపత్రిలో జిల్లా కలెక్టర్ సతీమణి కాన్పు



- మగ బిడ్డకు జన్మనిచ్చిన శ్రద్ధ జీతేష్ వి పాటిల్
- ప్రభుత్వ వైద్యంపై నమ్మకం పెంచిన కలెక్టర్

పాల్వంచ,సూర్య(మేజర్ న్యూస్)- పాల్వంచ వైద్య విధాన పరిషత్ ఆసుపత్రిలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జీతేష్ వి పాటిల్ సతీమణి శ్రద్ధ జీతేష్ వి పాటిల్ బుధవారం పండంటి మగ బిడ్డకు జన్మనిచ్చారు. తల్లీ, బిడ్డ ఆరోగ్యంగా ఉన్నారని వైద్యులు తెలిపారు. శ్రద్ధ జీతేష్ వి పాటిల్ గర్భవతి అయినప్పటి నుండి పాల్వంచ ప్రభుత్వ ఆసుపత్రిలోనే పరీక్షలు చేయించుకుంటున్నారు. ప్రతి ఒక్క మహిళా ప్రసవ సమయంలో ప్రభుత్వ ఆసుపత్రుల్లో అందుతున్న సేవలు పొందాలని జిల్లా కలెక్టర్ సూచించారు. జిల్లా కలెక్టర్ సతీమణి ప్రభుత్వ వైద్యశాలలో ప్రసవించడంతో ప్రభుత్వ వైద్యం పై కలెక్టర్ నమ్మకం పెంచారని పలువురు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు.

2లో

## గోగులపూడిలో పర్యటించిన

# ఐటిడిఎ పిఓ రాహుల్



అశ్వారావుపేట సూర్య, (మేజర్‌న్యూస్)- కొండరెడ్ల గిరిజన కుటుంబాలు జీవనోపాధి పెంపొందించుకోవడానికి తమ గ్రామాన్ని వదిలి ప్రభుత్వం కల్పిస్తున్న జీవనోపాధికి సంబంధించిన శిక్షణలు తీసుకొని సద్వినియోగం చేసుకోవాలని భద్రాచలం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి రాహుల్ పేర్కొన్నారు. బుధావరం అశ్వారావుపేట మండలంలోని గవర్నర్ దత్తత తీసుకున్న గ్రామం అయిన గోగులపూడి లోని కొండరెడ్ల యువతీ యువకులు వెదురుతో తయారుచేసిన వివిధ కళాకృతుల కేంద్రాన్ని ఐటిఇఎ పిఓ పరిశీలించారు.



- కొండరెడ్ల జీవనోపాధి పెంపుదలకు ఐటిడిఎ కృషి
- స్వయంఉపాధి శిక్షణలను సద్వినియోగం చేసుకోవాలి:
- పిఓ రాహుల్



## మహిళా సంఘాల ఉత్పత్తులకు ప్రణాళిక బద్ధంగా డిమాండ్ సృష్టించాలి

### మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

ఖమ్మం, మే - 28 : మహిళా సంఘాలు తయారు చేసే ఉత్పత్తులకు ప్రణాళిక బద్ధంగా డిమాండ్ సృష్టించాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. బుధవారం మంత్రి, ఖమ్మం నగరంలో 30 లక్షల అంచనా వ్యయంతో ఏర్పాటు చేసిన ఖమ్మం మహిళా మార్ట్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ మహిళా సంఘాలు తయారు చేసిన పరికరాలు, వస్తువుల విక్రయం కూడా వారి ద్వారానే జరగాలని పట్టుదలతో జిల్లా కలెక్టర్, మహిళా మార్ట్ ను ఏర్పాటు చేశారని తెలిపారు.

2లో

- జన సంచారం ఉన్న ప్రదేశాలలో మహిళా సంఘాల ఉత్పత్తులను ప్రదర్శించాలి
- నగరంలోని 4 మార్కెట్లలో కూడా మహిళా సంఘాలకు ప్రత్యేక సెంటర్ల ఏర్పాటు
- ఖమ్మం మహిళా మార్ట్‌ను ప్రారంభించిన మంత్రి తుమ్మల

# రూ 4 కోట్ల 15 లక్షల విలువ చేసే గంజాయి స్వాధీనం





మొదటి పేజీ తరువాయి

స్వాధీనం చేసుకున్న గంజాయి విలువ సుమారు రూ 4 కోట్ల 15 లక్షల 27వేలు విలువ ఉంటుందని పేర్కొన్నారు. ఐచర్ వ్యానులో ఉన్న ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకొని విచారణ చేయగా మధ్యప్రదేశ్ రాష్ట్రం, బెండ్ జిల్లా,హతర్ కరి కి చెందిన జస్రామ్ (డ్రైవర్), మరో వ్యక్తి మధ్యప్రదేశ్ రాష్ట్రం, బెండ్ జిల్లా, బరై గ్రామానికి చెందిన రామ్ కుమార్( డ్రైవర్) గా గుర్తించామన్నారు. నిషేధిత గంజాయిని మధ్యప్రదేశ్ రాష్ట్రం మొరేనా జిల్లా శంకర్ పుర గ్రామానికి చెందిన ప్రదీప్ రాం సేవక్, ఢిల్లీకి చెందిన దీపక్ చౌదరి అనే వ్యక్తులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, అల్లూరి సీతారామరాజు జిల్లా రామవరం మండలం నావగుడెం గ్రామానికి చెందిన కిలో శంకర్, చింతూరు మండలం కు చెందిన వంతల బాబురావు, అల్లూరి సీతారామరాజు జిల్లా కు చెందిన రామారావు, రాములు,అల్లూరి సీతారామరాజు జిల్లా రామవరం మండలం నావగూడెం గ్రామానికి చెందిన కిలో సాయిబాబు ల వద్ద కొనుగోలు చేసి ఐచర్ కంటైనర్ ద్వారా ఢిల్లీకి తరలిస్తున్నట్లు తమ విచారణలో తేలిందని పేర్కొన్నారు. విరంతా ఐచర్ వ్యాన్ క్యాబిన్ వెనుక భాగంలో ఎవ్వరికి అనుమానం రాకుండా ప్రత్యేకమైన అర తయారు చేసి అందులో గంజాయిని ప్యాకెట్ల రూపంలో టాక్ చేసి రవాణా చేస్తున్నట్లు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అల్లూరి సీతారామరాజు జిల్లా మోతుగూడెం పోలీస్ స్టేషన్ పరిధిలో తులసిపాక గ్రామం నుండి అట్టి నిషేదిత గంజాయిని లోడ్ చేసుకొని భద్రాచలం, కొత్తగూడెం, ఖమ్మం,హైదరాబాద్ మీదుగా ఢిల్లీకి తరలిస్తున్నట్లు పోలీసుల విచారణలో తేలిందని వెల్లడించారు. 7గురు నిందితులు పరారీలో ఉన్నారని వారిని త్వరలో పట్టుకుంటామని ఎస్పీ రోహిత్ రాజ్ తెలిపారు. ఏ1 జస్రామ్, ఏ2 రామ్ కుమార్,ఏ3 ప్రదీప్ రాం సేవక్ శర్మ,ఏ4 దీపక్ చౌదరి,ఏ5 కిలో శంకర్,ఏ6 వంతల బాబురావు, ఏ7 రామారావు, ఏ8 రాములు, ఏ9 కిలో సాయిబాబు అనే వ్యక్తులపై కేసు నమోదు చేశామని పేర్కొన్నారు. రవాణాకు ఉపయోగించిన ఐచర్,రెండు మొబైల్ ఫోన్ లను కూడా సీజ్ చేయడం జరిగిందన్నారు. ప్రభుత్వ నిషేధత గంజాయి అక్రమ రవాణాను భద్రాద్రి జిల్లా పోలీసులు సమర్ధవంతంగా అడ్డుకోవడం జరుగుతుందన్నారు. 2024 సంవత్సరంలో 112 కేసులలో 8078 కేజీలు, 2025 సంవత్సరంలో నేటి వరకు 3002 కిలోల నిషేదిత గంజాయిని స్వాధీనం చేసుకోవడం జరిగిందని వెల్లడించారు. బుధవారం పట్టుబడిన ఇద్దరు వ్యక్తులను జ్యుడిషియల్ రిమాండ్ నిమిత్తం కోర్టు కు తరలించామని పేర్కొన్నారు. ప్రభుత్వం నిషేదించబడిన గంజాయి ని అక్రమ రవాణా చేస్తున్న వారిని ఉపేక్షించేది లేదని వారిపై ఉక్కు పాదం మోపుతామని ఎస్పీ రోహిత్ రాజ్ హెచ్చరించారు.నిషేధిత గంజాయి అక్రమ రవాణాను సమర్ధవంతంగా అడ్డుకుని నిందితులను చాకచక్యంగా పట్టుకున్న జూలూరుపాడు సిఐ ఇంద్రసేనారెడ్డి,స్పెషల్ బ్రాంచ్ సిఐ శ్రీనివాస్, ఎస్సై రవి, సిసిఎస్ సిఐ రమాకాంత్, సిసిఎస్ ఎస్సై ప్రవీణ్ లను ఎస్పి రోహిత్ రాజ్ అభినందించారు. ఈ కార్యక్రమంలో అన్నపురెడ్డిపల్లి ఎస్సై చంద్రశేఖర్,జూలూరుపాడు ఏఎస్ఐ మల్లయ్య, హెడ్ కానిస్టేబుల్ దయానంద్, కానిస్టేబుళ్లు వెంకట్, కోటి,సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సంఘాల ఉత్పత్తులకు ప్రణాళిక బద్ధంగా డిమాండ్ సృష్టించాలి











మొదటి పేజీ తరువాయి

దళారులకు లాభం వెళ్లకుండా మహిళా సంఘాలు లాభ పడాలనే ఆకాంక్షతో ప్రభుత్వం మహిళా మార్ట్ ఏర్పాటు చేసిందని అన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత సీఎం రేవంత్ రెడ్డి మహిళా సంఘాలు తయారు చేసే వస్తువులను విక్రయించేందుకు హైదరాబాదులోని శిల్ప కళారామం వేదికలో అవకాశం కల్పించారని తెలిపారు. అదే విధంగా ఖమ్మం నగరంలో ప్రయోగాత్మకంగా ఖమ్మం మార్ట్ ఏర్పాటు చేసామని తెలిపారు. ఖమ్మం నగరంలో నాలుగు వైపులా ఉన్న నాలుగు మార్కెట్లలో కూడా మహిళా సంఘాల కోసం ప్రత్యేకంగా మార్ట్ లాంటి సౌకర్యాలను కల్పించాలని అన్నారు. ముదిగొండ మహిళలు బ్యాగులు తయారు చేశారని, బ్రాండెడ్ షాపుల కంటే చాలా బాగా ఉన్నాయని అన్నారు. మనం తయారు చేసిన వస్తువుకు వ్యాపారం జరగాలంటే అన్ని చోట్ల ప్రదర్శనలు చేయాలని మంత్రి సూచించారు. బస్ స్టాండ్, రైల్వే స్టేషన్ వంటి జనసంచారం అధికంగా ఉన్న ప్రాంతాల్లో కూడా చిన్న, చిన్న స్టాల్స్ వంటివి ఏర్పాటు చేసుకోవాలని మంత్రి సూచించారు. మహిళా సంఘాలు తయారు చేసిన వస్తువులు మన ప్రజలు వాడుకునేలా తయారు కావాలని అన్నారు. మన వస్తువులు పక్క దేశాలకు ఎగుమతి చేసే స్థాయికి ఎదగాలని మంత్రి తెలిపారు. మన పిల్లలు బాగా చదువుకుంటేనే పేదరికం నుంచి బయటకు వస్తామని, పిల్లలను లింగ బేదం లేకుండా ఉన్నత చదువులు చదివించాలని మంత్రి సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ మహిళలను ప్రత్యేకంగా ఆర్థికంగా బలోపేతం చేసేందుకు ప్రభుత్వం ఇందిరా మహిళా శక్తి కార్యక్రమాన్ని అమలు చేస్తుందని, ఇందులో భాగంగా మన ఖమ్మం జిల్లాలో ప్రత్యేకంగా టీ స్టాల్, షీ రాక్స్ సెంటర్, మహిళలకు లాభం కలిగేలా అనేక కార్యక్రమాలను ప్రత్యేకంగా అమలు చేస్తున్నామని కలెక్టర్ తెలిపారు. 6 నెలల క్రితం మంత్రి ఆదేశాల మేరకు ఖమ్మం జిల్లాలో మహిళా సంఘాలు తయారు చేసే ఉత్పత్తుల కోసం ప్రత్యేకంగా మహిళా మార్ట్ ఏర్పాటు చేశామని అన్నారు. మహిళలకు ఉత్పత్తులు తయారు చేయడంతో పాటు వాటి ప్యాకింగ్, మార్కెటింగ్ ఎలా చేయాలి, దళారులు లేకుండా లాభం పూర్తి స్థాయిలో మహిళలకు అందాలని మార్ట్ ఏర్పాటు చేశామని అన్నారు. మహిళా సంఘాల్లోని మహిళలకు మార్ట్ నిర్వహణపై శిక్షణ కూడా అందించామని అన్నారు. ఖమ్మం నుంచి వచ్చే ఫలితాలను దృష్టిలో ఉంచుకుని మిగిలిన మున్సిపాలిటీ లలో కూడా ఇటువంటి మార్ట్ ఏర్పాటుకు భవిష్యత్తులో చర్యలు తీసుకుంటామని అన్నారు. జిల్లాలో మహిళా సంఘాలు ఉత్పత్తి చేసే 20 రకాల వస్తువులు మన జిల్లా బ్రాండింగ్ తో ఏర్పాటు చేశామని అన్నారు. మన జిల్లా వాసుల కోసం మన మహిళా సంఘాలు తయారు చేసే ఉత్పత్తులు ఖమ్మం మహిళా మార్ట్ లో ఎటువంటి కల్తీ లేకుండా పూర్తి నాణ్యతతో కూడిన పదార్థాలు అందుబాటులో ఉంటాయని అన్నారు. మహిళా మార్ట్ ఆవరణలో ఏర్పాటు చేసిన టీ స్టాల్ ను మంత్రి ప్రారంభించి, టీ త్రాగారు. అనంతరం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రకాష్ నగర్ 29వ డివిజన్ లో టి.యూ.ఎఫ్.ఐ.డి.సి నిధులు 60 లక్షల రూపాయలతో చేపట్టిన సిసి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసి పనులు నాణ్యతతో పది కాలాలపాటు ఉండేలా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, మేయర్ పూనుకొల్లు నీరజ, మునిసిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, మార్కెట్ కమిటీ చైర్మన్, డి.ఆర్.డి.ఓ. సన్యాసయ్య, ఆర్డీఓ నరసింహా రావు, పంచాయతీ రాజ్ ఎస్ఇ వెంకట్ రెడ్డి, సంబంధిత శాఖల అధికారులు, కార్పొరేటర్లు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

# గోగులపూడిలో పర్యటించిన ఐటిడిఎ పిఓ రాహుల్

మొదటి పేజీ తరువాయి







ఈ సందర్భంగా ఆయన వారికి కొన్ని సూచనలు ఇస్తూ ఐటీడీఏ ద్వారా వెదురుతో తయారుచేసిన వివిధ కళాకృతులకు ఆర్డర్స్ ఇచ్చి మార్కెట్ సౌకర్యం కల్పిస్తామని, కొనుగోలు దారుల అభిరుచిని బట్టి డిజైన్లు తయారు చేసి సరసమైన ధరలకు అమ్ముకోని వ్యాపారాన్ని విస్తరించుకోవాలని అన్నారు. అలాగే సువాసన గల అగరబత్తీలు తయారు చేసుకోని అమ్మకాలు జరుపుకోవాలని అన్నారు. వెదురుతో తయారు చేసే కళాకృతులే కాకుండా నిరుద్యోగ గిరిజన యువతి యువకులకు తేనెటీగల పెంపకం, సెల్‌ఫోన్ రిపేర్, సోలార్ ప్యానల్ రిపేర్లు, స్వయం ఉపాధికి సంబంధించిన శిక్షణలు ఐటిడిఎ ద్వారా అందిస్తామని ఉత్సాహవంతులైన కొండ రెడ్ల యువత శిక్షణలు తీసుకొని జీవనోపాధి పెంపొందించుకోవాలని అన్నారు. రాజీవ్ యువ వికాసం దరఖాస్తులు చేసుకున్న యువకులకు తప్పనిసరిగా రుణాలు వచ్చేలా ప్రయత్నిస్తానని, పోడు పట్టాలు కలిగిన కొండ రెడ్ల గిరిజన 26 మంది రైతులు ఉన్నందున మూడు ఎకరాలకు ఒక యూనిట్ గా చేసి ఇందిరా సౌర జల వికాసం పథకం ద్వారా బోరు బావులు తవ్వించి డ్రిప్ ఇరిగేషన్ ద్వారా స్ప్రిన్కర్లు పైపులు అందించి భూమిలో సాగు చేసుకోవడానికి ఆయిల్ ఫామ్ మొక్కలు మునగ చెట్ల పెంపకం అంతర్ పంటలుగా కూరగాయలు పండ్లు మొక్కలు ఈ పథకము ద్వారా ప్రభుత్వమే భరించి పంట భూములు సాగు చేసుకోవడానికి వెసులుబాటు కల్పించిందని అందుకు రైతులందరూ ముందుకు రావాలని అన్నారు. సొంత ఇండ్లు లేని కొండ రేట్ల గిరిజన కుటుంబాలకు పిఎం జన్మని పథకం ద్వారా ఇందిరమ్మ ఇండ్లు నిర్మిస్తామని అన్నారు. అనంతరం తెలంగాణ గవర్నర్ దత్తత తీసుకున్న గ్రామాలకు విడుదల చేసిన నిధులు నుండి రూ.5 లక్షల విలువగల టెంట్ హౌస్, మైక్ సెట్ యువకులకు అందించారు. వెదురుతో వివిధ రకాల కళాకృతులు, అగరబత్తి తయారీలో శిక్షణ పొందిన యువతీ యువకులకు సర్టిఫికెట్లు అందించారు. అనంతరం గ్రామస్తులతో కలిసి గుబ్బల మంగమ్మ దేవస్థానాన్ని సందర్శించి పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, జేడియం హరికృష్ణ, ఎంపీడీవో ప్రవీణ్, ఎంపీఓ సీతారామరాజు, ఐటీడీఏ డి ఈ బాపనయ్య, పంచాయతీ సెక్రెటరీ మోతిలాల్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఇల్లందు నూతన ఓసికి పర్యావరణ అనుమతులు – జీయం కృష్ణయ్య



**ఇల్లందు,సూర్య(మేజర్‌న్యూస్) –** సింగరేణి కాలరీస్ ఇల్లందు ఏరియా నూతన జెకె కోల్ మైన్ ఉపరితల గనికి సంబంధించిన పర్యావరణ అనుమతులు మంజూరు అయినట్లు జీ యం కృష్ణయ్య తెలిపారు.కేంద్ర పర్యావరణ, అటవీ, వాతావరణ మార్పు మంత్రిత్వ శాఖ వారు మంజూరు చేసినట్లు దీనికి సంబంధించి అధికారిక పత్రం బుధవారం వారు విడుదల చేసినట్లుగా ఏరియా జనరల్ మేనేజర్ ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా నూతన జెకె కోల్‌మైన్ ఉపరితల గని ఏర్పాటుకు ఉన్న అన్ని అడ్డంకులు తొలగినట్టేనని త్వరితగతిన తదుపరి కార్యాచరణ రూపొందించి తగిన చెర్యలు చేపట్టి బొగ్గు ఉత్పత్తి అయ్యేలా అలాగే ఈ ఆర్థిక సంవత్సరంలో నూతన జెకె కోల్ మైన్ ఉపరితల గనికి కేటాయించిన 1.9 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యాన్ని అధిగమించడానికి సన్నాహాలు రూపొందిస్తున్నామని తెలిపారు.

# ముద్రగడ ఆధ్వర్యంలో ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు





## తెలుగు జాతిని ప్రపంచానికి పరిచయం చేసిన మహోన్నతుడు ఎన్టీఆర్

**ఇల్లందు టౌన్, సూర్య( మేజర్ న్యూస్) –** విశ్వవిఖ్యాత నటసార్వభౌముడు, తెలుగు ప్రజల ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన మహనీయుడు స్వర్గీయ నందమూరి తారక రామారావు అని తెలుగు దేశం పార్టీ ఇల్లందు నియోజకవర్గ కన్వీనర్ ముద్రగడ వంశీ పేర్కొన్నారు. బుధవారం ఎన్టీఆర్ 102వ జయంతి సందర్భంగా స్థానిక బుగ్గవాగు దగ్గర ఎన్టీఆర్ విగ్రహానికి తెలుగుదేశం పార్టీ శ్రేణులు పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ముద్రగడ మాట్లాడుతూ పేద ప్రజలకు కూడు, గూడు, గుడ్డ అనే మూడు అవసరాలను తీర్చడమే తన జీవితాశయంగా భావించిన ధీరోదాత్తుడు అన్న ఎన్టీఆర్ అని అన్నారు. సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళు అనే నినాదంతో ప్రజాస్వామ్యానికి కొత్త అర్ధం చెప్పిన దార్శనికుడు అని కొనియాడారు. అన్నగా ఆడబిడ్డలకు ఆస్తి, మండల వ్యవస్థతో ప్రజల వద్దకు పాలన, పేదలకు పక్కా ఇళ్ల నిర్మాణం, కిలో రూ 2 లకే బియ్యం అందించి తెలుగు ప్రజల్లో గుండెల్లో చిరస్థాయిగా నిలిచారన్నారు.తెలుగు జాతి సగౌరవంగా తలెత్తుకు నిలబడాలి అనే సంకల్పమే ఎన్టీఆర్ ది అన్నారు. చరిత్రలో స్థానం సంపాదించుకోవడం కాదు, చరిత్రనే సృష్టించిన చిరస్మరణీయుడు ఎన్టీఆర్ అని అన్నారు. ఈ కార్యక్రమంలోపట్టణ అధ్యక్ష కార్యదర్శులు పాలముల బాలకృష్ణ,దేశవ శ్రీహరి సీనియర్ నాయకులు శాంతి,కారు నరసన్న, అయ్యోరి నాగరాజు,సల్మాన్ రాజ్, దగ్గుల లింగయ్య, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడుని పరామర్శించిన మాజీ మంత్రి వనమా



**పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్) –** ఇటీవల అనారోగ్యానికి గురై హాస్పిటల్ లో వైద్యం చేయించుకున్న బిఆర్ఎస్ పార్టీ పాల్వంచ మండల అధ్యక్షుడు మల్లెల శ్రీరామ్ మూర్తి తన నివాసానికి తిరిగి వచ్చారు. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావు బుధవారం శ్రీరామ్ మూర్తి నివాసానికి వెళ్లి ఆయనను పరామర్శించి ఆరోగ్యం పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను ఆప్యాయంగా పలకరించి వారితో మాట్లాడారు. పరామర్శించిన వారిలో బిఆర్ఎస్వి పాల్వంచ పట్టణ అధ్యక్షుడు జూపెల్లి దుర్గాప్రసాద్, తదితరులు ఉన్నారు.

# ఇల్లందు ఏరియా స్థాయి నెలవారీ సమావేశం నిర్వహణ



**ఇల్లందు,సూర్య (మేజర్న్యూస్) –** సింగరేణి సంస్థ ఇల్లందు ఏరియా యాజమాన్యం, ఏరియా ప్రాతినిధ్య సంఘం ప్రతినిధుల మధ్య నెలవారీ సమావేశం ఏరియా జీఎం వి కృష్ణయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశం లో భాగంగా సింగరేణి కోల్ మైన్స్ లేబర్ యూనియన్ తరపున జే.వెంకటేశ్వర్లు ఏరియా వైస్ ప్రెసిడెంట్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఇల్లందు ఏరియా లో పనిచేసే కార్మికులు వారి పని స్థలాలలో ఎదుర్కొనే పలు సమస్యలను, విన్నపాల గురించి ప్రాతినిధ్య సంఘం తరపున ఏరియా జీఎం దృష్టి కి తీసుకువచ్చి సమస్యల పరిష్కార దిశకై చర్యలు చేపట్టాలని కోరారు.ఈ సందర్భంగా ఏరియా జీఎం వి.కృష్ణయ్య స్పందించి, సాధ్యమయ్యంతవరకు ప్రతి సమస్యను పరిష్కరించే విధం గా చర్యలు చేపడతామని తెలిపారు.ఈ కార్యక్రమం లో ఎస్ఓటు జి.యం. రామస్వామి, కేఓసి. పిఓ గోవింద రావు, జెకె. ఓసీ పిఓ. కృష్ణ మోహన్ ఏరియా ఇంజనీర్ ఆర్వీ నరసింహరాజు, డీజియం(సివిల్) రవికుమార్, సెక్యూరిటీ అధికారి అంజి రెడ్డి, ఏరియా వర్క్ షాప్ పవన్ కుమార్, క్రిస్టఫర్, దిపిప్ కుమార్ ప్రాతినిధ్య సంఘం తరపున, కే.సత్యనారాయణ ఆర్.బాబు రావు, పి. మాధవరావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# కార్మికుల సమస్యలను పరిష్కరించాలి – నజీర్ అహ్మద్



**ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్) –** ఇల్లందు ఏరియా కార్మికుల సమస్యలపై బుధవారం జరిగిన స్థానిక సింగరేణి జీఎం స్థాయి నిర్మాణాత్మక సమావేశంలో ఏఐటీయూసీ అనుబంధం గుర్తింపు సంఘం సింగరేణి కాల్స్ వర్కర్స్ యూనియన్ ఇల్లందు బ్రాంచ్ సెక్రటరీ మహమ్మద్ నజీర్ అహ్మద్ ఆధ్వర్యంలో దాసరి రాజారాం, ముస్తఫా,బుల్లెద్దుల శ్రీనివాస్ ప్రతినిధి బృందం అనేక సమస్యలను సింగరేణి చీఫ్ జనరల్ మేనేజర్ కృష్ణయ్య కు ఇతర అధికారుల దృష్టికి తీసుకెళ్లి విన్నవించారు. కేఓసి లో యాక్టింగ్ చెస్తున్న ఎక్స్ప్లోజీవ్ క్యారియర్ ప్రమోషన్స్ ఇవ్వాలని, కేఓసి 1 ఏరియాలో కార్మికుల సౌర్యార్ధం వెహికిల్ షెడ్ ఏర్పాటు చేయాలని, ఫిట్టర్స్ రూమ్ ల్యాంప్ రూమ్ పై కప్పులకు రేకులు మార్చాలని తెలిపారు. రీఎంప్లాయిమెంట్, ట్రాన్స్ఫర్స్ పై వివరణ ఇవ్వాలన్నారు.(ఎ) 24 సివిల్ ఏరియా రిజర్వాయర్ చుట్టూ కంచె ఏర్పాటు చేయాలని, టాయిలెట్స్ నిర్మించాలని, బోర్ వేల్స్ వద్ద పంపు ఆపరేటర్లకు ప్రత్యేక రూమ్ ఏర్పాటు చేయాలని పూర్తి స్థాయి లైటింగ్ ఏర్పాటు చే యాలని కోరారు. అన్ని మైన్స్ డిపార్ట్మెంట్ లలో హర్ట్ కు సంబంధించిన ప్రత్యేక మందులు అందుబాటులో ఉంచాలని, ఫస్ట్ ఎయిడ్ కిట్స్ ను ఫస్ట్ ఎయిడ్ రూమ్ లోఅందుబాటులో ఉంచాలని తెలిపారు.కాలనీలో అప్రకటిత విద్యుత్ కొతలను నివారించాలని, విద్యుత్ కోత వల్ల నైట్ షిఫ్ట్ విధులు ముగించుకొని విశ్రాంతి తీసుకోనె కార్మికులు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు.జేకెఓసి, కేఓసి, డిపార్ట్మెంట్ సేఫ్టీ కమిటీ లను ఇతర ఏరియాకు విజిట్ చేయించడం వల్ల అక్కడ సేఫ్టీ పై అవగాహన ఏర్పడుతుందన్నారు.ఇల్లందు ఏరియా అన్ని మైన్స్, డిపార్ట్మెంట్ లలో విధులు నిర్వహిస్తున్న మహిళా ఉద్యోగులకు క్రిచ్, డ్రెస్సింగ్ రూమ్స్ ,టూల్ బాక్స్ లు ఏర్పాటు చేయాలన్నారు.ఎస్అండ్ పీసి అఫీస్లో డ్రింకింగ్ వాటర్ ను,కూలర్ ను ఏర్పాటు చేయాలని, ఎన్–1 ప్లేడే విధానాన్ని సక్రమంగా అమలు చేసి అందరికీ సమానంగా ప్లేడే సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. జేకే5 ఓసి ఏర్పాటు చేసినప్పుడు నిర్వాసితులకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ, ఇతర పరిహారాలు ఏ విధంగా అయితే ఇచ్చారో నూతన ఓసి పూసపల్లి నిర్వాసితులకు అదేవిధంగా అన్ని వర్తించేలా చర్యలు తీసుకోవాలని పలు డిమాండ్లను పరిష్కరించాలని వారు కోరారు.

# మాదకద్రవ్యాల వినియోగం వల్ల యువత నాశనం అవుతుంది : ఎక్సైజ్ డిఎస్పి కరంచంద్





**పాల్వంచ,సూర్య(మేజర్ న్యూస్) –** మాదకద్రవ్యాల వినియోగం వల్ల యువత నాశనం అవుతుందని ఎక్సైజ్ డిఎస్పి కరంచంద్ పేర్కొన్నారు.మండలపరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కొమ్ముగూడెంలో నిర్వహిస్తున్న భౌతిక,రసాయన శాస్త్ర ఉపాధ్యాయుల శిక్షణా కేంద్రాన్ని బుధవారం ఆయన సందర్శించారు.ఈ సందర్భంగా మాదకద్రవ్యాల వినియోగం, వాటి వల్ల కలిగే అనర్ధాలపై అవగాహన కల్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పాఠశాల స్థాయిలో విద్యార్థులు మత్తు పదార్థాలైన సిగరెట్, గంజాయి వంటి మాదకద్రవ్యాల బారిన పడకుండా ఉపాధ్యాయులు వారిని చైతన్యవంతులను చేయాలని తెలియజేశారు .విద్యార్థులను క్రీడలు, సంగీతం, యోగా, చిత్ర లేఖనం వంటి ఆరోగ్యకరమైన పనుల్లో పాల్గొనెలా చూడాలన్నారు.కోర్స్ కోఆర్డినేటర్ యస్. కె.సైదులు మాట్లాడుతూ అన్నీ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలలో మాదకద్రవ్యాల వినియోగం లేకుండా చూసేందుకు ప్రత్యేకంగా విద్యార్థులు, ఉపాధ్యాయులతో కలిపి ఆంటీ డ్రగ్ అవేర్నెస్ కమిటీలను ఏర్పాటు చేశామని, పాఠశాల స్థాయిలో మాదకద్రవ్యాల వినియోగంనకు సంబంధించిన ఏ సమస్య తలెత్తిన పాఠశాల స్థాయిలో కమిటీలు పరిష్కరించేలా వారిని చైతన్యవంతం చేయడం జరిగింద న్నారు. అనంతరం ఎక్సైజ్ సీఐ సాంబమూర్తి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఉపాధ్యాయులకు మాదకద్రవ్యాల విను వినియోగం కలిగే అనర్థాలపైన చక్కటి అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో జిల్లా రిసోర్స్ పర్సన్లు ప్రభు సింగ్, సంపత్ కుమార్, శంకర్, మోహన్ కుమార్, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# దుర్గాప్రసాద్ పాసి(ఆటో రాజు)కు నివాళులర్పించిన న్యూడెమోక్రసీ, ఐఎఫ్టియు నాయకులు



**ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్) :** ఈనెల 27 మరణించిన దుర్గాప్రసాద్ పాసి(ఆటోరాజు) మృతదేహన్ని బుధవారం సిపిఐ(ఎం–ఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఆవునూరి మధు, ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు కొక్కు సారంగపాణి, ఆటో, మోటార్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు తోడేటి నాగేశ్వరరావు,ఎండి. రాసుద్దిన్ సందర్శించి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం ఏర్పాటుచేసిన సంతాపసభలో వారు పాల్గొని మాట్లాడుతూ దుర్గాప్రసాద్ పాసి(ఆటో రాజు)సిపిఐ(ఎం–ఎల్) న్యూడెమోక్రసీలో పనిచేశారని,ఐఎఫ్టియు అనుబంధ ఆటో వర్కర్స్ యూనియన్ వ్యవస్థాపక జిల్లా అధ్యక్షులుగా పనిచేస్తూ ఆటో కార్మికుల సమస్యల పరిష్కారానికి ఎంతగానో కృషి చేశారని అన్నారు.ఆయన మరణం ఆటో కార్మికులకు తీరని లోటని అన్నారు. రాజు మృతికి ప్రగాఢ సంతాపాన్ని వారి కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలిపారు.

సూర్య www.suryaa.com

గురువారం 29, మే, 2025

# కలెక్టర్ దంపతులకు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే కూనంనేని

**ప్రభుత్వ ఆస్పత్రిలో వైద్యంతోపాటు ప్రసూతి చేయించుకోవడం అభినందనీయం**

**ప్రభుత్వ ఆరోగ్య విధానాలపై నమ్మకాన్ని కలిగించిన కలెక్టర్ దంపతులు**

**కార్పొరేట్ ఆస్పత్రులకు ధీటుగా వైద్య సేవలందిస్తున్న ప్రభుత్వ ఆస్పత్రులు**

**సకల సౌకర్యాలతో ప్రభుత్వ ఆస్పత్రులను తీర్చిదిద్దుతున్నాం**

**నవజాత శిశువుకు దీవెనలు అందించిన కూనంనేని**



**పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్ ) –** పాల్వంచ ప్రభుత్వ ఆసుపత్రి లో కానుపు చేయించుకున జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, సతీమణి శ్రద్ధ జితేష్ వి పాటిల్ దంపతులకు కొత్తగూడెం శాసనసభ సభ్యులు బుధవారం ఒక్క ప్రకటనలో శుభాకాంక్షలు, అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కూనంనేని మాట్లాడుతూ ప్రభుత్వ వైద్యంపై ప్రజలకు నమ్మకం కలిగించే విధంగా జిల్లా కలెక్టర్ దంపతులు ప్రభుత్వ వైద్యశాలలో వైద్యంతో పాటు ప్రసూతి చేయించుకోవటం అభినందనీయమని అన్నారు. నియోజకవర్గంలోని ప్రభుత్వ ఆసుపత్రులలో కార్పొరేట్ స్థాయి వైద్యం అందించడానికి, సకల సౌకర్యాలు అందించడానికి తీవ్ర కృషి చేస్తున్నట్లు తెలిపారు. పాల్వంచ సిహెచ్ సి లో కలెక్టర్ సతీమణి ప్రసూతి తో పాటు గతంలో మోకాలు శాస్త్ర చికిత్స, కవలల గర్భిణీకి నార్మల్ డెలివరీ లాంటి అనేక అరుదైన వైద్య సేవలు అందిస్తున్న పాల్వంచ ఆస్పత్రి సూపర్డెండెంట్, ఆర్ఎంఓ, డాక్టర్లు, వైద్య సిబ్బందిని, నిత్యం విద్యా విధాన పరిషత్ ఆసుపత్రులను పర్యవేక్షిస్తూ, సమన్వయం చేస్తూ డిసి హెచ్ఎస్ డాక్టర్ రవిబాబును ఆయన ప్రత్యేకంగా అభినందించారు. వైద్యులు వైద్య సిబ్బంది మరింత బాధ్యతగా విధులు నిర్వర్తిస్తూ మరిన్ని మెరుగైన సేవలను పేదలకు అందించాలని సూచించారు. కలెక్టర్ దంపతుల నవజాత శిశువుకు దీవెనలు అందించారు.

# తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ నిర్వహణ, ఏర్పాట్లపై సమీక్షా



**కొత్తగూడెం సింగరేణి, సూర్య(మేజర్ న్యూస్) –** కొత్తగూడెం ఏరియా జిఎం కార్యలయంలో జూన్ 2న నిర్వహించే 11వ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ ఏర్పాట్లు, నిర్వహణ పై కొత్తగూడెం ఏరియా ఎస్ఓటు జిఎం జి.వి.కోటి రెడ్డి ఏరియాలోని సంబంధిత అధికారులతో బుధవారం సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా అధికారులకు రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల నిర్వహణకు సూచనలను, సలహాలను ఇచ్చారు. ఈ వేడుకలను విజయవంతం చేయాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఏరియా ఇంజనీర్ కే. సూర్యనారాయణ రాజు, ఎజిఎం (ఫైనాన్స్) కే. హన సుమలత, డిజిఎం (పర్సనల్) బి. శివ కేశవరావు, డిజిఎం (ఈ, ఎం) టి.శ్రీకాంత్, సీనియర్ పిఓలు మజ్జి మురళీ, జి. సంఘమిత్ర, ఏరియా సెక్యూరిటీ అధికారి యూ. అభిలాష్, మేనేజ్మెంట్ ట్రైనీ (సివిల్) సుమంత్, సేవకో–ఆర్డినేటర్ సి. హెచ్. సాగర్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# రాజీవ్ వికాస పథకం నిజమైన లబ్ధిదారులకు అందాలి

**బిఎస్ పి సీనియర్ నాయకులుకంపాటి నరేష్**



**ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)–** ఇటీవల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన రాజీవ్ యువ వికాసం పథకం తెలంగాణ రాష్ట్ర నిరుద్యోగులకు చాలా వరకు ఆర్థికంగా సమాజంలో బ్రతకడానికి ఉపయోగ పడే పథకం కాబట్టి అధికారులు, నాయకులు నిజమైన లబ్దిదారులను గుర్తించి ఈ పథకాన్ని వర్తింపచేయాలని బహుజన సమాజ్ పార్టీ సీనియర్ నాయకులు కంపాటి నరేష్ అన్నారు. కానీ కొంతమంది నాయకులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు, నాయకులకు ఈ పథకానికి అర్హులుగా గుర్తిస్తున్నారు. గ్రామపంచాయతీలో ఎటువంటి గ్రామసభ లేకుండా లబ్దిదారులను ఫైనల్ చేస్తున్నారు. ఇకనైనా అధికారులు, నాయకులు నిజమైన లబ్దిదారులను గుర్తించాలని లేనియడల జిల్లా వ్యాప్తంగా ఆందోళన చేస్తామని నరేష్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# హమాలీలకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి- కొక్కు సారంగపాణి



**ఇల్లందుటౌన్, సూర్య (మేజర్ న్యూస్)–** హమాలీ కార్మికులకు ప్రభుత్వం సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ఐఎఫ్టియు అనుబంధ తెలంగాణ హమాలీ, మిల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కొక్కు సారంగపాణి డిమాండ్ చేశారు.బుధవారం ఇల్లెందు ఐఎఫ్టియు కార్యాలయంలో పందిర్లపల్లి వీరన్న అధ్యక్షతన జరిగిన ఐఎఫ్టియు అనుబంధ రెండు హమాలీ యూనియన్ల జిల్లా స్థాయి విలీన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు.నిత్యం బరువులు మోసే హమాలీ కార్మికులు నడుము నొప్పులు,కాళ్ల నొప్పులు,ఇతర అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.కీలకమైన రంగంలో పనిచేస్తున్న వీరికి ప్రభుత్వం సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయడంలో వైఫల్యం చెందిందని విమర్శించారు.ఇప్పటికైనా ప్రభుత్వం హమాలీలకు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేసి ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

**జిల్లా నూతనకార్యవర్గం ఎన్నిక**

తెలంగాణ హమాలీ మిల్ వర్కర్స్ యూనియన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులుగా పందిర్లపల్లి వీరన్న,ఉపాధ్యక్షులుగా బి. మంచా,ప్రధాన కార్యదర్శిగా యాసారపు వెంకన్న,సహాయ కార్యదర్శిగా కొప్పుల శ్రీనివాస్,కోశాధికారిగా మేఖల వినోద్ లతో పాటు మరో 10మంది కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు రాష్ట్ర సహాయకార్యదర్శి ఎండి.రాసుద్దీన్, రాష్ట్ర నాయకులు తోడేటి నాగేశ్వరరావు,హమాలీ యూనియన్ జిల్లా నాయకులు గడ్డం నాగేష్, బొర్ర భిక్షం,బి.కిషన్, చేబోతు రవి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు






**మున్సిపల్ కార్మికులకు బట్టలు పంపిణీ**

**పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)–** తెలుగుదేశం పార్టీ స్థాపకుడు, విశ్వవిఖ్యాత నటసార్వభౌముడు మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు 102వ జయంతి వేడుకలు టీడీపీ పార్టీ పట్టణ అధ్యక్షుడు కళ్యాణం లక్ష్మీపతి ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. దీనిలో భాగంగా పాల్వంచలోని పోస్ట్ ఆఫీస్ సెంటర్లో ఎన్టీఆర్ విగ్రహానికి రాష్ట్ర నాయకులు కాపా కృష్ణమోహన్ పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ స్వర్గీయ ఎన్టీఆర్ యావత్ తెలుగు జాతికి వన్నెతెచ్చిన మహనీయుడని, తెలుగువారు గర్వించదగ్గ విధంగా ఎన్నో సంక్షేమ పథకాలు పేదవాడికి అందించి కుటుంబ జీవన విధానాన్ని సమూలంగా మార్చి వేశారని కొనియాడారు. విద్య, వైద్యం, తాగునీరు ప్రతి పల్లెకు విద్యుత్ పేదవాడికి కూడు గుడ్డ నీడ అనే నినాదంతో పాలన సాగించారన్నారు. ఆర్థిక పురోభివృద్ధికి ఉమ్మడి రాష్ట్రాలను దేశంలోనే పేరుందే విధంగా రాజకీయాలు కొనసాగించి అట్టడుగు వర్గంలో ఉన్న అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ మహిళ సామాజిక వర్గాలకు రాజకీయ వానమాలు నేర్పి చట్టసభల్లో ప్రజల కోసం గళం వినిపించిన ఘనత నందమూరి తారక రామారావుకే దక్కుతుందన్నారు. ఎన్టీఆర్ ఆశయాలకు స్ఫూర్తిగా నేడు చంద్రబాబు నాయుడు విజన్ 20 20 సంకల్పం చేపట్టి రెట్టింపు అభివృద్ధికి బాటలు వేసారన్నారు. ఈ కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ పాల్వంచ మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్, కొత్తగూడెం మార్కెట్ కమిటీ చైర్మన్ కిలారు నాగేశ్వరావు పాల్గొని పూలమాలవేసి నివా ళు లర్పించారు. ఈ వేడుకలలో జిల్లా నాయకులు వడ్లమూడి పూర్ణచంద్రరావు తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు కొండపల్లి నాగయ్య. మైనేని బాబురావు కత్తి శీను తోట కోటేశ్వరరావు, డొప్పలపూడి సురేష్, లౌక్య నాయక్ రామ్ దాస్ నాయక్, తెలుగు యువత నాయకులు అర్తిమల్ల శ్రీకాంత్, పాడిబండ్ల అభినవ్, చనుమోలి శీను, ఇటుకల శీను, రాంబాబు, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**మున్సిపల్ కార్మికులకు బట్టలు పంపిణీ**

ఎన్టీఆర్ పుట్టినరోజు వేడుకలకు పాల్వంచ మున్సిపాలిటీ పారిశుద్ధ మహిళా కార్మికులకు చీరల వితరణ కార్యక్రమం కళ్యాణం లక్ష్మీపతి పట్టణ అధ్యక్షుడు తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖహ్య అతిథిగా పాల్వంచ మున్సిపల్ కమిషనర్ హాజరై మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారకరామారావు ఆశయాలకు అనుగుణంగా నేడు మహిళలకు ప్రాధాన్యతను ఇచ్చి చీరల బహుకరణ చేయడం ఎంతో గర్వించదగ్గ విషయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకుడు కాపా కృష్ణ మోహన్ పాల్గొని తెలుగుదేశం పార్టీ పేదవాడికి సహాయం చేయడానికి వారి పక్షాన పోరాటం చేయడానికి ఎల్లప్పుడూ సంసిద్ధంగానే ఉంటుందని ప్రసంగించారు.ఈ కార్యక్రమంలో వడ్లమూడి పూర్ణచంద్రరావు మండల పార్టీ అధ్యక్షులు బాబురావు కొల్లి శ్రీను అభినవ్ మున్సిపల్ సానిటరీ ఇన్స్పెక్టర్ ప్రసాదు పాల్గొని 60 మంది శానిటేషన్ మహిళా వర్కర్లకు చీరలు అందించినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# రిక్రూట్మెంట్ సెల్‌లో తనిఖీలు చేపట్టిన చీఫ్ లైజన్ అధికారి



**కొత్తగూడెం సింగరేణి,సూర్య(మేజర్ న్యూస్)–** కొత్తగూడెం సింగరేణి ప్రధాన కార్యాలయంలోని రిక్రూట్మెంట్ సెల్ లో బుధవారం సింగరేణి ఎస్టి ఉద్యోగస్తులు చీఫ్ లైజన్ అధికారి, వారి సభ్యుల బృందం తనిఖీ నిర్వహించారు. దీనిలో భాగంగా సింగరేణి సంస్థలో ఖాళీగా ఉన్న పోస్టులను అంతర్గత, ఎక్స్టర్నల్ పద్ధతిలో భర్తీ కొరకు సంబంధించిన రూల్ ఆఫ్ రిజర్వేషన్ రోస్టర్ రిజిస్టర్లను తనిఖీ చేశారు.ఈ సందర్భంగా జిఎం (పర్సనల్) రిక్రూట్మెంట్ బెర్నడెట్ నికోలస్ మాట్లాడుతూ సింగరేణి ఎస్టి ఉద్యోగస్తుల చీఫ్ లైజన్ అధికారి, వారి సభ్యుల బృందం రోస్టర్ తనిఖీ పై సంతృప్తి వ్యక్తం చేశారని తెలియజేసారు.ఈ కార్యక్రమములో ఎస్‌టి ఉద్యోగస్తుల చీఫ్ లైసన్ అధికారి, ఇల్లందు ఏరియా జనరల్ మేనేజర్ వీసం కృష్ణయ్య, జిఎం (పర్సనల్) రిక్రూట్మెంట్ బెర్నెడెట్ నికోలస్, ఎస్‌టి అసోసియేషన్ ప్రెసిడెంట్ ఏ.భాస్కర్ రావు, జనరల్ సెక్రెటరీ బి.నాగేశ్వర రావు, వర్కింగ్ ప్రెసిడెంట్ డి.పంతులా, కార్పొరేట్ లైజన్ ఆఫీసర్ కె . హతి రామ్, కార్పోరేట్ ఎస్‌టి అసోసియేషన్ ప్రెసిడెంట్ ఎం.రాంబాబు, కార్పొరేట్ సెక్రటరి బి. రాంసింగ్, రిక్రూట్మెంట్ సెల్ అధికారులు డిజిఏం (పర్సనల్) పి.వేణు గోపాల రావు, పర్సనల్ మేనేజర్ కె.ప్రకాశరావు, డివై.పిఎం డి.నాగేశ్వరరావు, పిఓఏ సిహెచ్ వెంకట రమణ, రిక్రూట్మెంట్ సెల్ సిబ్బంది పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com

గురువారం 29 మే 2025

# మహిళా సంఘాల ఉత్పత్తులకు ప్రణాళిక బద్ధంగా డిమాండ్ సృష్టించాలి.....

-రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు

-జన సంచారం ఉన్న ప్రదేశాలలో మహిళా సంఘాల ఉత్పత్తులను ప్రదర్శించాలి

-నగరంలోని 4 మార్కెట్లలో కూడా మహిళా సంఘాలకు ప్రత్యేక సెంటర్ల ఏర్పాటు

-ఖమ్మం మహిళా మార్ట్ ను ప్రారంభించిన మంత్రి తుమ్మల













**ఖమ్మం (సూర్య బ్యూరో):**

మహిళా సంఘాలు తయారు చేసే ఉత్పత్తులకు ప్రణాళిక బద్ధంగా డిమాండ్ సృష్టించాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. బుధవారం మంత్రి, ఖమ్మం నగరంలో 30 లక్షల అంచనా వ్యయంతో ఏర్పాటు చేసిన ఖమ్మం మహిళా మార్ట్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ మహిళా సంఘాలు తయారు చేసిన పరికరాలు, వస్తువుల విక్రయం కూడా వారి ద్వారానే జరగాలని పట్టుదలతో జిల్లా కలెక్టర్, మహిళా మార్ట్ ను ఏర్పాటు చేశారని తెలిపారు. దళారులకు లాభం వెళ్లకుండా మహిళా సంఘాలు లాభ పడాలనే ఆకాంక్షతో ప్రభుత్వం మహిళా మార్ట్ ఏర్పాటు చేసిందని అన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత సీఎం రేవంత్ రెడ్డి మహిళా సంఘాలు తయారు చేసే వస్తువులను విక్రయించేందుకు హైదరాబాదులోని శిల్ప కళారామం వేదికలో అవకాశం కల్పించారని తెలిపారు. అదే విధంగా ఖమ్మం నగరంలో ప్రయోగాత్మకంగా ఖమ్మం మార్ట్ ఏర్పాటు చేసామని తెలిపారు. ఖమ్మం నగరంలో నాలుగు వైపులా ఉన్న నాలుగు మార్కెట్లలో కూడా మహిళా సంఘాల కోసం ప్రత్యేకంగా మార్ట్ లాంటి సౌకర్యాలను కల్పించాలని అన్నారు. ముదిగొండ మహిళలు బ్యాగులు తయారు చేశారని, బ్రాండెడ్ షాపుల కంటే చాలా బాగా ఉన్నాయని అన్నారు. మనం తయారు చేసిన వస్తువుకు వ్యాపారం జరగాలంటే అన్ని చోట్ల ప్రదర్శనలు చేయాలని మంత్రి సూచించారు. బస్ స్టాండ్, రైల్వే స్టేషన్ వంటి జనసంచారం అధికంగా ఉన్న ప్రాంతాల్లో కూడా చిన్న, చిన్న స్టాల్స్ వంటివి ఏర్పాటు చేసుకోవాలని మంత్రి సూచించారు. మహిళా సంఘాలు తయారు చేసిన వస్తువులు మన ప్రజలు వాడుకునేలా తయారు కావాలని అన్నారు. మన వస్తువులు పక్క దేశాలకు ఎగుమతి చేసే స్థాయికి ఎదగాలని మంత్రి తెలిపారు. మన పిల్లలు బాగా చదువుకుంటేనే పేదరికం నుంచి బయటకు వస్తామని, పిల్లలను లింగ బేదం లేకుండా ఉన్నత చదువులు చదివించాలని మంత్రి సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ మహిళలను ప్రత్యేకంగా ఆర్థికంగా బలోపేతం చేసేందుకు ప్రభుత్వం ఇందిరా మహిళా శక్తి కార్యక్రమాన్ని అమలు చేస్తుందని, ఇందులో భాగంగా మన ఖమ్మం జిల్లాలో ప్రత్యేకంగా టీ స్టాల్, షీ రాక్స్ సెంటర్, మహిళలకు లాభం కలిగేలా అనేక కార్యక్రమాలను ప్రత్యేకంగా అమలు చేస్తున్నామని కలెక్టర్ తెలిపారు. 6 నెలల క్రితం మంత్రి ఆదేశాల మేరకు ఖమ్మం జిల్లాలో మహిళా సంఘాలు తయారు చేసే ఉత్పత్తుల కోసం ప్రత్యేకంగా మహిళా మార్ట్ ఏర్పాటు చేశామని అన్నారు. మహిళలకు ఉత్పత్తులు తయారు చేయడంతో పాటు వాటి ప్యాకింగ్, మార్కెటింగ్ ఎలా చేయాలి, దళారులు లేకుండా లాభం పూర్తి స్థాయిలో మహిళలకు అందాలని మార్ట్ ఏర్పాటు చేశామని అన్నారు. మహిళా సంఘాల్లోని మహిళలకు మార్ట్ నిర్వహణపై శిక్షణ కూడా అందించామని అన్నారు. ఖమ్మం నుంచి వచ్చే ఫలితాలను దృష్టిలో ఉంచుకుని మిగిలిన మున్సిపాలిటీ లలో కూడా ఇటువంటి మార్ట్ ఏర్పాటుకు భవిష్యత్తులో చర్యలు తీసుకుంటామని అన్నారు. జిల్లాలో







మహిళా సంఘాలు ఉత్పత్తి చేసే 20 రకాల వస్తువులు మన జిల్లా బ్రాండింగ్ తో ఏర్పాటు చేశామని అన్నారు.

మన జిల్లా వాసుల కోసం మన మహిళా సంఘాలు తయారు చేసే ఉత్పత్తులు ఖమ్మం మహిళా మార్ట్ లో ఎటువంటి కల్తీ లేకుండా పూర్తి నాణ్యతతో కూడిన పదార్థాలు అందుబాటులో ఉంటాయని అన్నారు. మహిళా మార్ట్ ఆవరణలో ఏర్పాటు చేసిన టీ స్టాల్ ను మంత్రి ప్రారంభించి, టీ త్రాగారు. అనంతరం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రకాష్ నగర్ 29వ డివిజన్ లో టి.యూ.ఎఫ్.ఐ.డి.సి నిధులు 60 లక్షల రూపాయలతో చేపట్టిన సిసి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసి పనులు నాణ్యతతో పది కాలాలపాటు ఉండేలా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, మేయర్ పూనుకొల్లు నీరజ, మునిసిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, మార్కెట్ కమిటీ చైర్మన్, డి.ఆర్.డి.ఓ. సన్యాసయ్య, ఆర్డీఓ నరసింహా రావు, పంచాయతీ రాజ్ ఎస్ఇ వెంకట్ రెడ్డి, సంబంధిత శాఖల అధికారులు, కార్పొరేటర్లు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

# అందరం ఏకమై ప్రభుత్వ బడులను కాపాడుకుందాం

## -పిల్లలను ప్రభుత్వ బడులలో చేర్పిద్దాం

## -పారుపల్లి నాగేశ్వరరావు పిలుపు

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**

చర్చిలు మసీదులు గుడిల కోసం ఐక్యంగా కదిలే ప్రజలు మన ఊరి మనబడి కోసం ఏకమై బడిని నిలబెట్టుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి నాణ్యమైన విద్యను పొందాలని, ప్రభుత్వ బడులను కాపాడుకోవాలని టిఎస్ యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పారుపల్లి నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. బుధవారం నాడు ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లల నమోదు పెంపుదల కొరకు టీఎస్ యుటిఎఫ్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న ప్రచార జాతా పెనుబల్లి మండలంలోని టేకులపల్లి, పెనుబల్లి , లంకాసాగర్, మండాలపాడు , లంకపల్లి, తదితర గ్రామాలలో నిర్వహించారు . ఈ సందర్భంగా తల్లిదండ్రులనుద్దేశించి ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో సుశిక్షితులైన ఉపాధ్యాయులు ఉన్నారని, విశాలమైన తరగతి గదులు , ఆటస్థలం ఉన్నాయని తల్లిదండ్రులందరూ తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి నాణ్యమైన విద్యను ఉచితంగా పొందాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ బడులను కాపాడాల్సిన బాధ్యత తల్లిదండ్రుల పైన ఉన్నదని తెలియజేశారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు,నోటు పుస్తకాలు, వర్క్ బుక్కులు, ఏకరూప దుస్తులు ఉచితంగా అందించబడుతున్నాయని, నాణ్యమైన మధ్యాహ్న భోజనం, వారానికి మూడు సార్లు కోడిగుడ్లు, రాగిజావ అందిస్తున్నారని తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలలను ఆదరించి పిల్లలను చేర్పించి, ఫీజుల భారం లేని



ఉచిత విద్య పొందాలని, విద్యార్థుల సమగ్ర వికాసానికి ప్రభుత్వ పాఠశాలలు దోహదపడుతాయని తెలియజేశారు. గ్రామాలలో ప్రతి ఇంటికి వెళ్ళి ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను చేర్పించాలని టీఎస్ యుటిఎఫ్ శ్రేణులు ఈరోజు నుండి పది రోజులు పాటు జిల్లాలో ప్రచారం నిర్వహిస్తాయని తెలియజేశారు. ఆంగ్ల మాధ్యమంలో విద్యా బోధన, ఉచిత ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తారని, అత్యున్నత విద్యార్హతలు కలిగిన టీచర్లు ఉంటారని తల్లిదండ్రులకు వివరిస్తామని తెలియజేశారు. తల్లిదండ్రుల ఆశను ప్రైవేటు విద్యా వ్యాపారులు సొమ్ము చేసుకుంటున్నారని అన్నారు. మన ఊరు – మనబడి, అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల ద్వారా మౌళిక వసతుల కల్పన మెరుగైందని తెలియజేశారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి వారి భవిష్యత్తుకు భరోసా ఇవ్వాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ ప్రచార జాతాలో నాయకులు శ్రీనివాసరావు, నాగేశ్వరరావు, విజయకుమార్ ,శ్రీనివాస్, రవికుమార్ ,రాము ,ప్రసాద్ రంగబాబు , మురళి, వెంకటేశ్వరరావు, వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# తెలుగువారి ఆత్మగౌరవాన్ని నిలబెట్టిన మహనీయుడు

## - ఘనంగా మాజీ సీఎం ఎన్టీఆర్ జయంతి వేడుకలు

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**





తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు జయంతి వేడుకలను పెనుబల్లి మండలంలో ఘనంగా నిర్వహించారు. తెలంగాణ తెలుగు మహిళా ఉపాధ్యక్షురాలు చలసాని ఝాన్సీ రాణి ఆధ్వర్యంలో వియ్యం బంజర రింగ్ సెంటర్ లోని గాంధీ విగ్రహం వద్ద ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి కేకులు కత్తిరించారు. ఈ సందర్భంగా ఆచంట శ్రీను మాట్లాడుతూ... తెలుగువారి ఆత్మగౌరాన్ని నిలబెట్టిన వ్యక్తి ఎన్టీ రామారావు అని అన్నారు. ముఖ్యమంత్రిగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలు, కిలో రెండు రూపాయలకు బియ్యం, పేదవాడికి ఇల్లు, రెవెన్యూ వ్యవస్థలో పలు విప్లమాత్మకమైన మార్పులు తీసుకొచ్చిన మహా నేతాన్ని కొనియాడారు. ఎన్టీఆర్ జయంతిని పురస్కరించుకుని కా పాత కారాయగూడెం గ్రామానికి చెందిన 9వ తరగతి పేద విద్యార్థిని గుణదల మణిచందనకు చలసాని ఝాన్సీ రాణి నోటి పుస్తకాలను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ అభిమానులు ఆచంట శ్రీను, సయ్యద్ బాబు, అనుమోలు సాంబశివరావు, ముత్యం సత్యం, బాబురావు, శేషయ్య, కల్లూరి రామారావు, పంతంగి వెంకటేశ్వరావు, దిరిశాల రాంబాబు, ఎర్రగుర్ల వెంకటేశ్వరావు, ఎలమర్తి మధు తదితరులు పాల్గొన్నారు.

## పచ్చి రొట్టె విత్తనాలు పంపిణీ

కల్లూరు సూర్య టౌన్ న్యూస్



మే 28 : తెలంగాణ రాష్ట్ర సర్కారు రైతన్నకు రాయితీ పై అందించే పచ్చి రొట్టె విత్తనాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఏఎంసి చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి కల్లూరు ఏఎంసీ కార్యాలయంలో తెలిపారు మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్ నందు రైతులకు పచ్చి రొట్టె విత్తనాలను ఆమె బుధవారం పంపిణీ చేశారు. అనంతరం ఆమె మీడియాతో మాట్లాడుతూ పచ్చి రొట్టె విత్తనాలను వ్యవసాయ పంట పొలంలో వేసుకుని 45 రోజుల తరువాత కలియ దున్నడం వల్ల పంట దిగుబడి పెరగడంతో పాటు,భూమి సారవంతంగా మారు తుందన్నారు.ఈనెల 28 నుంచి 30 కేజీల పచ్చి రొట్టె విత్తనాలను రాయితీ పై పంపిణీ చేస్తామని తెలిపారు. కల్లూరు సొసైటీ కి 1200 బస్తాలు కేటాయించారని,ఒక రైతులకు 30 కేజీల బస్తా ఇస్తామని, బస్తా ధర రూ.2,137లుగా నిర్ణయించారని తెలిపారు సంబంధింత వ్యవసాయ అధికారి మాట్లాడుతూ విత్తనాలు కావాల్సిన రైతులు వ్యవసాయ భూమి పాసుపుస్తకం,ఆధార్‌కార్డు జిరాక్స్ కాపీలను జత చేసి వ్యవసాయ మార్కెట్ కార్యాలయానికి తీసుకుని రావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ అధికారులు,సొసైటీ డైరెక్టర్లు,కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు అభిమానులు రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా ఎన్ టీ ఆర్ జయంతి వేడుకలు

### – పూలమాల వేసి, నివాళులు అర్పించిన ఎమ్మెల్యే మట్టా రాగమయి.

సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:



మాజీ ముఖ్య మంత్రి, తెలుగు దేశం పార్టీ స్థాపకులు, తెలుగు జాతి ఆత్మ గౌరవం చాటిన మహానుభావులు, నట సార్వభౌముడు స్వర్గీయ శ్రీ నందమూరి తారకరామారావు జయంతి సందర్బంగా సత్తుపల్లి నియోజకవర్గం శాసనసభ్యులు శ్రీమతి డాక్టర్ మట్టా రాఘమయి దయానంద్ ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి, ఘన నివాళులు అర్పించినారు. ఈ కార్యక్రమం లో సత్తుపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, సత్తుపల్లి నియోజకవర్గం తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## లారీ ఢీకొని మూడు పాడి గేదెలు మృతి

### –రూ. 2.50 లక్షలు నష్టం

పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....



లారీ ఢీ కొట్టడంతో మూడు పాడి గేదెలు మృత్యువాత చెందాయి. పెనుబల్లి మండలం పెనుబల్లి గ్రామం గోదా తిరుపతిరావు అనే పాడి రైతుకు చెందిన మూడు పాడి గేదెలను బుధవారం తెల్లవారుజామున మేతకని బయలుదేరాయి. పెనుబల్లి వద్ద జాతీయ రహదారిపై దాటుతున్న గేదెలను వియ్యం బంజర వైపు కంకర లోడుతో వస్తున్న టిప్పర్ లారీ ఢీ కొట్టడంతో తీవ్ర గాయాలతో గేదలు మృతి చెందాయి. కుటుంబ పోషణ, జీవనాధారమైన పాడి పశువులు రోడ్డు ప్రమాదంలో చనిపోవడంతో రైతు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. సుమారు రూ. 2.50 లక్షలు నష్టం వాటిల్లిందని బాధితుడు వాపోయాడు. ఘటన స్థలంలో పెనుబల్లి పశు వైద్యులు మృతి చెందిన గేదెలకు పోస్టుమార్టం నిర్వహించారు. జీవనాధారం కోల్పోయి విచారణ వ్యక్తం చేస్తున్న బాధిత పాడి రైతు గోదా తిరుపతిరావు కుటుంబానికి నష్ట పరిహారం చెల్లించి ఆదుకోవాలని స్థానిక గ్రామస్తులు ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు.

## రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు

సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:

వ్యవసాయ కళాశాల అశ్వరావుపేట వారి ఆధ్వర్యంలో బుధవారం కొత్తూరు రైతు వేదికలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు అను కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కొత్తూరు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ చల్లగుల్ల కృష్ణయ్య మాట్లాడు తూ ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం రైతులతో శాస్త్రవేత్తలను మమేకం చేయడానికి ఈ కార్యక్రమం చేపట్టటం నిజంగా అభినందనీయం అన్నారు. ముందు ముందు ఇటువంటి కార్యక్రమాలు మరిన్ని చేపట్టి రైతులకు మేలు చేకూర్చేలా చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కళాశాల, అసోసియేట్ డీన్ డాక్టర్ జే. హేమంత్ కుమార్ మాట్లాడుతూ రైతులు భూసార పరీక్ష ఫలితాల ఆధారంగా రసాయన ఎరువులను సమతుల్యంగా వాడాలి అన్నారు. యూరియాను మరియు ఇతర ఎరువులను తగిన మోతాదులో వాడటం వలన సాగు ఖర్చులు తగ్గించుకొని అధిక నికర లాభాలు పొందవచ్చు అన్నారు. రైతులు పంట మార్పిడి చేయటం మరియు పంట అవశేషాలను భూమిలో కలియదండటం వలన భూసారం పెరుగుతుంది అన్నారు. రైతులు పంటల సాగులో పాటించవలసిన శాస్త్రీయ మెలకువలు గురించి వివరించారు. అనంతరం వ్యవసాయ అధికారి వై.శ్రీనివాసరావు మాట్లాడుతూ విత్తనాలు మరియు రసాయనాలు కొనుగోలు చేసినప్పుడు రైతులు తప్పనిసరిగా రసీదులను భద్రపరచుకొని, ఏదైనా సమస్యలు వచ్చినట్లయితే వ్యవసాయ అధికారులను సంప్రదిస్తే రైతులు నష్టపోకుండా ఉంటారు అని తెలియపరిచారు. అదేవిధంగా సాగునీరు వినియోగంలో పాటించాల్సినటువంటి శాస్త్రీయ మెలకువలను రైతులకు వివరించారు. అనంతరం వ్యవసాయ కళాశాల



శాస్త్రవేత్త డాక్టర్ ఎం. రాంప్రసాద్ మాట్లాడుతూ భూసార పరీక్షలకు మట్టి నమూనాను ఏ విధంగా సేకరించాలి, ఏ పోషకాలను పంటలకు ఏం మోతాదులో ఏ విధంగా వాడాలి తెలిపారు.అదే విధంగా పర్యావరణ పరిరక్షణకు చెట్ల పెంపకం యొక్క ఆవశ్యకతను రైతు లకు వివరించారు. అదేవిధంగా పంట మార్పిడి వలన కలిగే ప్రయోజనాలను వివరించారు.అనంతరం శాస్త్రవేత్త డాక్టర్ ఆర్. రమేష్ మాట్లాడుతూ ఉద్యాన పంటల సాగులో పాటించాల్సినటువంటి మెలకువలు, పంట అవశేషాలను భూమిలో కలియ పెట్టుకోవడం వల్ల కలిగేటువంటి ప్రయోజనాలను గురించి వివరించారు. తరువాత పశు సాహసం చాలకులు డాక్టర్ ప్రదీప్, మరియు పశు వైద్యులు డాక్టర్ శశిదీప్ మాటాడుతూ వ్యవసాయానికి పాడి పరిశ్రమకు విడదీయరాని అనుబంధం ఉంది. రైతాంగం వ్యవసాయంతో పాటు అనుబంధ రంగాలను కూడా చేపట్టినట్లయితే అధిక లాభాలను పొందవచ్చు అన్నారు. వేసవికాలంలో పశు పోషణ్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలను గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో చల్లగుంల నరసింహారావు వ్యవసాయ విస్తరణ అధికారులు నరేష్ , ఆశాజ్యోతి, వాసంతి,వ్యవసాయ కళాశాల విద్యార్థులు తో పాటు కొత్తూరు రైతులు సోదరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రభుత్వంనకిలీ విత్తనాలు అరికట్టాలి

### -రైతులకు సబ్సిడీపై విత్తనాలు ప్రభుత్వం అందించాలి, -30న కలెక్టర్ వద్ద ధర్నాను జయప్రదం చేయండి.

### – సిపిఐ(ఎం) వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం డిమాండ్

వైరాసూర్యమేజర్ న్యూస్:–

మార్కెట్ లో, గ్రామాల్లో మధ్య దళారులు నకిలీ విత్తనాలు రైతులను నమ్మించి అమ్మే ప్రయత్నం చేస్తే వారిని రాష్ట్ర ప్రభుత్వం, వ్యవసాయ శాఖ అధికారులు కఠినంగా శిక్షించాలని, నకిలీ విత్తనాలు అరికట్టే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని సిపిఐ(ఎం) వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం సిపిఐ(ఎం) వైరా డివిజన్ కార్యాలయం బోడెపూడి భవనంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు సుంకర సుధాకర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో భూక్యా వీరభద్రం మాట్లాడుతూ వైరా కేంద్రంగా, అదేవిధంగా నియోజకవర్గంలోని గిరిజన ప్రాంతాల్లో నకిలీ విత్తనాల బెడదతో గతంలో రైతులు తీవ్రంగా నష్టపోయారని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం రైతులకు అన్ని రకాల నాణ్యమైన విత్తనాలు సబ్సిడీపై అందించాలని ఆయన డిమాండ్ చేశారు. వ్యవసాయ శాఖ అధికారులు అన్ని గ్రామాలు, ప్రాంతాల్లో పర్యవేక్షణ చేసి నకిలీ విత్తనాలు రైతులకు చేరకుండా మధ్య దళారులను గుర్తించి చర్యలు చేపట్టాలని కోరారు.




ప్రభుత్వం వ్యవసాయ సీజన్ ప్రారంభమైంది కాబట్టి నాలుగు ఎకరాల పైబడిన రైతులకు రుణమాఫీ డబ్బులు వెంటనే అందించాలని కోరారు. మే 30వ తేదీన ఉపాధి కూలీలకు రావాల్సిన పెండింగ్ బిల్లుల సమస్యపై కలెక్టరేట్ వద్ద జరుగు ధర్నాకు ఉపాధి కూలీలు అందరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో సిపిఐ(ఎం) వైరా పట్టణ కార్యదర్శి చింతనిప్పు చలపతిరావు, వైరా రూరల్ మండల కార్యదర్శి బాణాల శ్రీనివాసరావు, డివిజన్ కమిటీ సభ్యులు తోట నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

## పచ్చి రొట్ట విత్తనాలు పంపిణి ప్రారంభం

పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....

ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పాత కారాయిగూడెం లో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ భాగం నీరజా పచ్చి రొట్ట విత్తనాలు బుధవారం పంపిణీ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ రైతులు పచ్చి రొట్ట విత్తనాలు వినియోగించి భూసారాన్ని కాపాడుకొని పంటల సాగులో అధిక దిగుబడి సాధించాలని పిలుపునిచ్చారు. నేల సారవంతత ను బట్టి రసాయన ఎరువులు వాడుకుని వీలైనంత వరకు సేంద్రీయ పద్ధతులు పాటించి నాణ్యమైన పంట పండించి సమాజ ఆరోగ్యం కాపాడాలని హితవు పలికారు. ప్రభుత్వం పచ్చి రొట్ట విత్తనాలు పంపిణీ చేస్తుందని ఈ అవకాశంను రైతులు సద్వినియోగం చేసుకుని వారి భూమి సారవంతం చేసుకోవాలని వైస్ చైర్మన్ రాజబోయిన కోటేశ్వరరావు కోరారు. అనంతరం రైతులకు విత్తనాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం, కారాయిగూడెం అధ్యక్షుడు చింతనిప్పు సత్యం,



మండల పెద్దలు పంది వెంకటేశ్వర రావు, చీకటి రామారావు, వంకాయలపాటి వెంకటేశ్వర రావు, స్థానిక వ్యవసాయ అధికారి ప్రసాద్ రాజు, వ్యవసాయ విస్తరణ అధికారులు ఎన్. ఎస్. వి. సమంత, హర్ష నందిని, సి. హెచ్. బుచ్చిబాబు, స్థానిక రైతులు పాల్గొన్నారు.

# కూతురు పుట్టిన ఇళ్లు కళకళలాడుతూ ఉంటుంది.....



**- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**
**-తల్లిదండ్రుల ఆలోచనల్లో మార్పు వస్తేనే ఆడపిల్లలకు సమానత్వం**
**-పురుషులతో పోటీపడుతూ ప్రతి రంగంలో మహిళలు ముందంజలో నిలుస్తున్నారు.**
**-లినగరంలోని ద్వారకనగర్ లో ఆడపిల్ల జన్మించిన తల్లిదండ్రుల ఇంటికి వెళ్లి స్వీట్ బాక్స్ అందించి, శుభాకాంక్షలు తెలిపిన జిల్లా కలెక్టర్**



**ఖమ్మం (సూర్య బ్యూరో):**
సామాజికంగా తల్లిదండ్రుల ఆలోచనల్లో మార్పు వస్తేనే ఆడపిల్లలకు సమానత్వం లభిస్తుందని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. ఆడపిల్లలు పుట్టడం అదృష్టమని తెలుపుతూ, ప్రతి బుధవారం జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్న మా పాప - మా ఇంటి మణిదీపం కార్యక్రమంలో భాగంగా ఖమ్మం నగరం 51వ డివిజన్ ద్వారకనగర్ లో బేగం కుటుంబ సభ్యులు, అంగన్వాడి టీచర్లు, ఆశా కార్యకర్తలు అందంగా ఇంటిని అలంకరించి ఆడపిల్లలను పుట్టనిద్దాం.. ఆడపిల్లలను పెరగనిద్దాం.. అమ్మాయిలు ఐపీఎస్, ఐఎఎస్, పోలీస్, డాక్టర్, టీచర్, లాయర్, సైంటిస్ట్, పైలెట్ పలు రంగాల్లో ఉన్నతంగా రాణించాలనే నినాదాలతో ముగ్గులు వేసి కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ కు ఘన స్వాగతం పలికారు. షాజీదాబేగం- అఖీల్ దంపతులకు 12 ఫిబ్రవరి, 2025న ఆడపిల్ల పుట్టిన విషయం తెలిసి, వారి ఇంటికి వచ్చిన జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ పాప తల్లిదండ్రులతో పాటు నాన్నమ్మ, పెద్దనాన్న, పెద్దమ్మ బంధువులను కలిసి స్వీట్ బాక్స్, ఫ్రూట్స్, నూతన దుస్తులు, సర్టిఫికెట్ అందించి శుభాకాంక్షలు తెలిపి శాలువాలతో సన్మానించారు. చేతులతో పాపను ఎత్తుకొని రంగు రంగుల పూలతో ముస్తాబు చేసిన ఊయలలో వేసి పాప చిరునవ్వుకు కలెక్టర్ మురిసిపోయారు. సమాజానికి ఆడపిల్లల ఆవశ్యకత ఏలాంటిదో వివరించారు. జిల్లా వ్యాప్తంగా అధికారులు ఈ కార్యక్రమంలో ఆడబిడ్డలను ఆశీర్వదించడం చూస్తుంటే సంతృప్తి కలుగుతుందని ఆనందం వెలిబుచ్చారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, సమాజంలో మహిళలు విద్యా, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో ముందుంటున్నారని, ఆడపిల్లలను బాధ్యతగా పెంచి పోషించి బంగారు భవిష్యత్ను కల్పించాలని కోరారు. ఆడబిడ్డ పుట్టిన తల్లిదండ్రులు అదృష్టవంతులు అని అన్నారు. అమ్మాయిలను మగవారితో సమానంగా విద్య, వైద్యం, న్యాయం, సంరక్షణ, సామాజిక ఎదుగుదలకు అవకాశాలు కల్పించాలని సూచించారు. ఆడపిల్లలే ఇంటికి మణి దీపాలు ప్రస్తుత ఆధునిక యుగంలో అన్ని రంగాలలో పురుషులతో సమానంగా పోటీపడుతూ దూసుకెళ్తున్న మహిళలు ఏ రంగంలో తక్కువ కాదు అని నిరూపిస్తున్నారని అన్నారు. కుటుంబ వ్యవస్థలో, సమాజం అత్యాధునిక అభివృద్ధి పథంలో కొనసాగటానికి ప్రధాన భూమిక మహిళలదే అని, మహిళలను బాల్యం నుండే ప్రోత్సహించి దేశ అభ్యున్నతికి అందరూ కషి చేయాలని తెలియజేశారు. అమ్మాయిలు గొప్ప స్థానం లో ఎదిగేందుకు ఎవరికి తక్కువ కాకుండా పెంచాలని,



మనం ఆశించే మార్పు మన ఇంటి నుండే ప్రారంభించాలని, ఆడబిడ్డ కుటుంబానికి అమ్మగా ఉంటుందని, అన్ని బంధాలకు మాతృప్రేమ పంచేవారని అన్నారు. సమాజంలో అమ్మాయి పుడితే మనకు అమ్మ పుట్టినట్లు భావించాలని కలెక్టర్ సూచించారు.మహిళా శిశు సంక్షేమం కోసం ప్రభుత్వాలు అనేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని, జిల్లాలో ఏ ఇంట్లో ఆడపిల్ల పుట్టినా జిల్లా అధికారులు వెళ్లి తల్లిదండ్రులకు స్వీట్ బాక్స్ ఇచ్చి, మంచి సందేశం అందించాలని, మహాలక్ష్మి ఇంట్లో పుట్టినందుకు శుభాకాంక్షలు తెలిపాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించామని కలెక్టర్ తెలిపారు.ఆనతరం పాప తల్లిదండ్రులు మాట్లాడుతూ, మా ఇంటికి కలెక్టర్ వచ్చి మా పాపకు ఆశీస్సులు అందించి, పాప భవిష్యత్తు గురించి చెప్పడం ఎంతో సంతోషంగా ఉందని, కలెక్టర్ చెప్పిన విధంగా మా పాపను మంచిగా చదివించి ఉన్నత స్థాయిలో ఉండే విధంగా తీర్చిదిదుతామని, పాప పెద్దయిన తర్వాత ఇంటికి కలెక్టర్ గారే స్వయంగా వచ్చి దీవించి వెళ్లారని తెలిపి ఈ నాటి మధుర క్షణాలను పంచుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సిడిపివో బి. వీరభద్రమ్మ, సూపర్వైజర్ విజయలక్ష్మి, ఆశా కార్యకర్తలు, అంగన్వాడి టీచర్లు, సిబ్బంది, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ట్రంప్ చెబితే మోడీ యుద్ధాన్ని నిలిపేశారు...

**- సిపిఐ జాతీయ సమితి సభ్యులు భాగం హేమంతరావు**
**- అట్టహాసంగా వరంగల్ క్రాస్ రోడ్ సిపిఐ శాఖ సమావేశం**
**- 28, 29, 30 డివిజన్లో నూతన కమిటీలు ఏకగ్రీవ ఎన్నిక**



**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్:**
యుద్ధానికి వ్యతిరేకమని కమ్యూనిస్టులు చెబితే తమను పాకిస్తానీ సపోర్టర్లని చిత్రీకరించి.. ట్రంప్ చెబితే మాత్రం ప్రధాని మోడీ యుద్ధాన్ని నిలిపివేసే ద్వంద వైఖరిని ప్రదర్శించాడని సిపిఐ జాతీయ సమితి సభ్యులు భాగం హేమంతరావు అన్నారు. బుధవారం ఎదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని వరంగల్ క్రాస్ రోడ్డులో గల మా కాంప్లెక్స్ లోని పోటు ప్రసాద్ , వెంపటి సూర్యనారాయణ మీటింగ్ హాల్లో శాఖ సమావేశాన్ని అట్టహాసంగా నిర్వహించారు. తొలుత డిబిఆర్ సర్కిల్లోని అరుణ పతాకాన్ని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్ ఆవిష్కరించారు. అలాగే ఇటీవల ఉగ్రదాడిలో మృతి చెందిన ఫహల్గాం, సిపిఐ పార్టీ సభ్యులకు రెండు నిమిషాలు సంతాపాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సురేందర్ , సైదిరెడ్డి ,రాజు, యోబు అధ్యక్షతన నిర్వహి చిన సభలో ఆయన మాట్లాడారు... బిజెపి పార్టీ మతతత్వ రాజకీయాలు చేస్తూ ప్రజల్లో విద్వేషాలు రెచ్చగొడుతుంది అన్నారు. భారతదేశాన్ని హిందూ దేశంగా మార్చాలని లక్ష్యంతో క్రిస్టియన్, ముస్లింలని శత్రువులుగా చిత్రీకరిస్తుండదం ఎంతవరకు సమంజసం అన్నారు. లౌకిక దేశంలో అధికార కాంక్షతో సాగిస్తున్న ఈ ధమనకాండ ఎంతో పెను ప్రమాదకరమైందని



ఆందోళన వ్యక్తం చేశారు. అలాగే గిరిజన హక్కుల కోసం పోరాటం చేసే నక్సలైట్లను ఆపరేషన్ కగర్ పేరుతో హతమార్చడం సరికాదన్నారు. నక్సలైట్లు చర్చలకు వస్తామని చెప్పినప్పటికీ తమ నిరంకుశ వైఖరిని కొనసాగిస్తూనే ఉన్నారని ఆరోపించారు. సోషలిజంతో సమ సమాజాన్ని స్థాపించాలనుకునే కమ్యూనిస్టులు బిజెపి చేస్తున్న మత రాజకీయాలపై ప్రజలను చైతన్య పరచాలని పిలుపునిచ్చారు. అనంతరం



నూతనంగా 28 ,29, 30 డివిజన్లకు సంబంధించిన సిపిఐ, ఏఐవైఎఫ్, మహిళా సమాఖ్య అధ్యక్ష, కార్యదర్శులు, సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్ మొహమ్మద్ మౌలానా, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మిడ కంటి చిన్న వెంకటరెడ్డి, సిపిఐ జిల్లా సమితి సభ్యులు చెరుకుపల్లి భాస్కర్, బానోతు రాంకోటి, సిపిఐ మండల కార్యదర్శి పుచ్చకాయల సుధాకర్ , యువజన, మహిళా సమాఖ్య సభ్యులు, సిపిఐ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సైబర్ నేరస్తుడును అరెస్టు చేసిన ఖమ్మం సైబర్ క్రైమ్ పోలీసులు

**ఖమ్మం (సూర్య బ్యూరో):**



ఆన్లైన్ లో ట్రేడింగ్ మరియు ఇన్వెస్ట్మెంట్ లో డబ్బులు పెడితే ఎక్కువ లాభాలు వస్తాయని నమ్మించి, సుమారు 1.62 కోట్ల రూపాయలు మోసం చేసిన కేసులో మరోకరిని ఖమ్మం సైబర్ క్రైమ్ పోలీసులు సిద్దిపేట లో అరెస్టు చేసినట్లు ఖమ్మం పోలీస్ కమిషనర్ సునిల్ దత్ గారు తెలిపారు. కేసు వివరాలలోకి వెళితే ఖమ్మం జిల్లాలోని బోనకల్ మండలానికి చెందిన సాఫ్ట్వేర్ ఇంజనీర్ కి ఫోన్ చేసి ఆన్లైన్ లో ట్రేడింగ్ మరియు ఇన్వెస్ట్మెంట్ చేస్తే అధిక లాభాలు వస్తాయని ఆశచూపి వాట్సప్ మరియు ట్రేడింగ్ లింకుల ద్వారా సుమారు 1.62 కోట్ల రూపాయలు ఇన్వెస్ట్మెంట్ చేసి మోసపోయిన కేసులో గాను తేదీ 26.05.2025 ముగ్గురు నిందుతులను అరెస్ట్ చేసి రిమాండ్ కి తరలించిన నేపద్యంలో 27.05.2025 మరొక్క నిందుతుడు అయిన నలువాల అర్జున్, 33 సం. ని గుర్తించి సిద్దిపేట జిల్లాలో అరెస్టు చేసి ఖమ్మం సైబర్ క్రైం కోర్టులో హాజరు పరిచి, రిమాండ్ కి తరలించినట్లు తెలిపారు. ఈ కేసుల విచారణలో ముఖ్య పాత్ర వహించిన సైబర్ క్రైం డి.ఎస్పీ CH.R.V. ఫణిందర్ గారిని, ఎస్సై లు రంజిత్ కుమార్, విజయ్ కుమార్ మరియు సైబర్ క్రైం పోలీస్ స్టేషన్ సిబ్బందిని ఖమ్మం సి.పి గారు అభినందించారు.

## కల్లూరులో మండల టిడిపి కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు

**కల్లూరు సూర్య టౌన్ న్యూస్ మే 29 :**
పట్టణంలో ప్రధాన సెంటర్ సౌమ్య మెడికల్ దుకాణం ప్రక్కన గల యుగపురుషుడు విశ్వ విఖ్యాత నట సార్వభౌముడు తెలుగు ప్రజల ఆత్మ గౌరవాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన మహోన్నత మహ వ్యక్తి స్వర్గీయ నందమూరి తారక రామారావు 102 వ జయంతి సందర్భంగా పట్టణంలో టి డీ పీ జండాను ఆవిష్కరించి నందమూరి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు అనంతరం స్వీట్స్ పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు అక్కడ నుండి మండల పరిధి లింగాల గ్రామంలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అంతే కాకుండా ఎన్టీఆర్ జయంతి సందర్భంగా లింగాల గ్రామంలో అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లా టి టి డీ పీ నాయకులు కాకర్ల రంగారావు మాజీ యం పి టీ సీ సభ్యులు టి టీడీపీ మండల నాయకులు పోట్రు శ్రీనివాసరావు జాస్తి శ్రీనివాసరావు, మండల నాయకులు ప్రముఖ వైద్యులు పి రాధాకృష్ణమూర్తి, మద్దినేని రాధాకృష్ణ దేవరపల్లి వెంకట్రావు మద్దినేని సురేష్, దేవరపల్లి భాస్కరరావు దేవరపల్లి నాగ ప్రసాద్ టి టీడీపీ నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



సూర్య
www.suryaa.com
గురువారం 29 మే 2025

# ఘనంగా మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ ఎన్టీఆర్ జయంతి వేడుకలు

## –కేక్ కట్ చేసి స్వీట్లు పంచుకున్న టిడిపి నాయకులు,కార్యకర్తలు

**జూలూరుపాడు,సూర్య(మేజర్ న్యూస్)–**

మండల కేంద్రంలో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు,ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు జయంతి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో నాయకులు,అభిమానులు చంద్రుగొండ క్రాస్ రోడ్ వద్ద ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు.ఎన్టీఆర్ జయంతిని పురస్కరించుకొని కేక్ కట్ చేసి స్వీట్లు పంచుకున్నారు. ఎన్టీఆర్ జయంతి వేడుకలను ఉద్దేశించి టిడిపి జిల్లా నాయకులు వడ్డే వెంకటనారాయణ,చలమల్ల గోవిందు మాట్లాడుతూ వెండితెరపై తన అభినయనంతొ ఎన్టీఆర్ తెలుగు ప్రజల గుండెల్లో చిరస్మరణీయులుగా నిలిచారని, అనేక జానపద,పౌరాణిక,సాంఘిక చిత్రాల్లో నటించి ఎనలేని ఖ్యాతి గడించారని పేర్కొన్నారు.అనంతరం ఎన్టీ రామారావు రాజకీయాల్లో రంగ ప్రవేశం చేసి బడుగు బలహీన వర్గాల ప్రజలను రాజకీయంగా చైతన్యవంతుల్ని చేసేందుకు తెలుగు దేశం పార్టీని స్థాపించారని, ఆ క్రమంలోనే టిడిపి పార్టీ ఆవిర్భవించిందని,పార్టీ స్థాపించిన అన్నది కాలంలోనే అధికారంలోకి వచ్చి అనేక విప్లవాత్మకమైన సంస్కరణలను ఎన్టీఆర్ ప్రవేశపెట్టారని పేర్కొన్నారు



.నాడు, నేడు బడుగు బలహీన వర్గాల ప్రజల అభ్యున్నతి కోసం టిడిపి పార్టీ పనిచేస్తుందన్నారు. తెలంగాణలో టిడిపి పార్టీకి పూర్వ వైభవం వస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు రోకటి నరసింహారావు, కొండెం వెంకటేశ్వర్లు, మోతుకూరి నరేష్, కళ్యాణం రమేష్, సాయిన్ని నాగార్జున్,పెంటికల వీరబాబు,సాయిన్ని కృష్ణార్జున్, మల్లయ్య,ఎస్ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల సమస్యలను పరిష్కరించండి

## – జీఎంను కోరిన ఐఎన్ టీయూసి వైస్ ప్రెసిడెంట్ ఎండీ రజాక్.

**కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)–**

కొత్తగూడెం ఏరియాలో విధులు నిర్వహిస్తున్న కార్మికుల సమస్యలను పరిష్కరించాలని ఏరియా ఐఎన్ టీయూసి వైస్ ప్రెసిడెంట్ ఎండీ రజాక్ కోరారు. దీనిలో భాగంగా బుధవారం ఏరియా జనరల్ మేనేజర్ షాలేం రాజ్ ను రజాక్ కలిసి కార్మిక సమస్యల పరిష్కారం కోరుతూ రిప్రెజెంటేషన్ ఇచ్చారు.ఈ సందర్భంగా ఈ నెల 14వ తేదీన కేజీఎం ఏరియా లో గైర్హాజరు కార్మికులకు రుద్రంపూర్ ఆర్ సి ఓ క్లబ్ లో కౌన్సిలింగ్ నిర్వహించారని, ఆ కౌన్సిలింగ్ లో వివిధ వ్యాధులతో బాధపడుతున్న వారు, వివిధ రకాల ఆపరేషన్ లు జరిగి డ్యూటీలు చేయలేని ఉద్యోగులు మెడికల్ రిపోర్ట్ లను అధికారులకు చూపించడం జరిగినదని జీఎం కు వివరించారు. ఆ కౌన్సిలింగ్ హాజరైన డాక్టర్ వారి మెడికల్ రిపోర్ట్స్ పరిశీలించడం జరిగినదని, తీవ్రమైన వ్యాధులు, ఆపరేషన్ లు అయిన ఉద్యోగులు డ్యూటీలు చేయలేకపోతున్నారని తెలిపారు. తద్వారా ఉద్యోగ కుటుంబాలు ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతున్నారు. కనుక వారి ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని వారి సర్వీస్ తో నిమిత్తం లేకుండా మెయిన్ హాస్పిటల్ కు పంపించి వారిని అన్ఫిట్



చేసేవిదంగా తగిన చైర్యలు తీసుకోవాలని జీఎం ని కోరారు. ఈ విషయంలో సానుకూలంగా స్పందించిన జీఎం సరైన మెడికల్ రిపోర్ట్స్ ఉన్న వారికి న్యాయం జరిగే విధంగా ప్రయత్నం చేస్తానని హామీ ఇచ్చినట్లు రజాక్ తెలిపారు.

ఈ కార్యక్రమం లో చిలక రాజయ్య, పోశం శ్రీనివాస్, కల్వల శ్రీనివాస్, సీతారాం, సాగర్, మల్లికార్జున్, ఖాజాపాష, క్రాంతి, మూర్తి, గుత్తుల రవి, వెంకట్రామ్, ప్రశాంత్ రాము, పాల్గొన్నారు.

# నాణ్యమైన విత్తనాలు మాత్రమే రైతులకు విక్రయించాలి

## –బోనకల్లు ఎస్సై వెంకన్న

**బోనకల్లు సూర్య మేజర్ న్యూస్**

నాణ్యమైన విత్తనాలు మాత్రమే రైతులకు విక్రయించాలని నకిలీలు అంటగడితే కేసులు నమోదు చేస్తామని బోనకల్లు ఎస్సై వెంకన్న అన్నారు. పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు వైరా ఏసీపీ రహెమాన్ పర్యవేక్షణలో వ్యవసయశాఖ (ఏఓ) వినయ్,(ఏఇఓ) హరికృష్ణ తో కలసి మండలంలోని విత్తనాలు అండ్ ఎరువుల దుకాణాలలో, గోడౌన్లలో సంయుక్తంగా అకస్మిక తనిఖీలు చేపట్టారు. దుకాణాల్లో ఉన్న విత్తనాల స్టాక్ వివరాలను, ఎరువులు, పురుగు మందులను పరిశీలించారు. అదేవిధంగా విత్తనాలకు సంబంధించిన బిల్లు పుస్తకాలు, డెలివరి చలాన్లను, మార్కెటింగ్ అగ్రిమెంట్, వచ్చిన స్టాక్, విత్తనాల విక్రయ రిజిస్టర్, లాట్ రిజిస్టర్, రైతు విక్రయ రిజిస్టర్, లైసెన్స్ సక్రమంగా వున్నాయ లేదా అని పరిశీలించారు.ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ... రైతులకు నాణ్యమైన విత్తనాలు అందేలా పకడ్బంది చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఎవరైనా ప్రముఖ బ్రాండెడ్ కంపెనీల విత్తనాల పేరుతో నాసి రకం, నకిలీ విత్తనాలు అంటగట్టి రైతులను మోసం చేయాలని చూస్తే ఉపేక్షించేది లేదన్నారు.రైతులు సైతం విత్తనాలు కొనుగోలు సమయంలో అప్రమత్తత పాటిస్తూ ..కొనుగోలు రశీదు తీసుకోవాలని సూచించారు. డీలర్లు, ఫెర్టిలైజర్ షాపు



యజమానులు రైతులకు నకిలీ, కాలం చెల్లిన విత్తనాలు, ఎరువులు, నిషేధిత పురుగు మందులు విక్రయిచవద్దని, రైతులకు నష్టం కలిగేలా వ్యవహారింవద్దని అన్నారు. మార్కెట్ లో నకిలీ విత్తనాల విక్రయం జరుగకుండా టాస్క్ ఫోర్స్ బృందాల నిరంతరం పర్యవేక్షణ వుంటుందని తెలిపారు. కొంతమంది దళారులు ముఠాలుగా ఏర్పడి, తక్కువ డబ్బుకు విత్తనాలు ఇస్తామని ఆశ చూపి రైతులను మోసం చేస్తారని, ఇటువంటి వారిపై గ్రామాల్లో సైతం నిఘా పెట్టామని తెలిపారు. నకిలీ విత్తనాలు అమ్మినట్లు తెలిస్తే వెంటనే మండల వ్యవసాయ శాఖ అధికారికి గాని స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు.

# ఆటో రాజుకుకన్నీటి వీడ్కోలు

**ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్)–**



ఇల్లందు ఆటో డ్రైవర్ దుర్గ ప్రసాద్ పాసి (రాజు) మంగళవారం నాడు ఆర్థిక ఇబ్బందులతో మృతి చెందిన విషయం పాఠకులకు విధితమే. అయితే ఆయన అంతిమక్రియలు బుధవారం పట్టణంలోని 14 వ నెంబర్ బస్తీలో జరిగాయి.రాజు పార్థివ దేహానికి పూలమాలలతో కన్నీటి వీడ్కోలు పలికారు. అనంతరం ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు కుంటా నవాబ్, ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా జిల్లా కార్యదర్శి షేక్ యాకుబ్ షావలి, ఇల్లందు ఏరియా అధ్యక్ష కార్యదర్శులు పాయం వెంకన్న, మల్లెల వెంకటేశ్వర్లు ఆటో యూనియన్ జిల్లా నాయకులు పిల్లీ మల్లేష్, పాల్గొని మాట్లాడుతూ, రాజు ఆర్థిక ఇబ్బందులతో ఆత్మహత్య చేసుకోవడం జరిగిందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్ర ప్రభుత్వం ఉచిత బస్ ప్రయాణం వల్ల ఆటోలలో ప్యాసింజర్ ఎక్కడం లేదన్నారు. దీని మూలాన ఆటో డ్రైవర్లకు ఫైనాన్సులు కట్టలేక, కుటుంబ పోషణ ఎల్లక తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులు ఆటో డ్రైవర్లు పడుతున్నారని అన్నారు. పని లేకపోవడం వల్ల ఇలా ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆత్మహత్యలతో సమస్య పరిష్కారం కాదని బతికుండి కొట్లాడాలని ఆటో డ్రైవర్లకు విజ్ఞప్తి చేశారు. ఇప్పటికైనా తెలంగాణ రాష్ట్ర ప ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డ్రైవర్లకు చేస్తానన్న సహకారాన్ని వెంటనే అందించాలని వారు డిమాండ్ చేశారు.

# విత్తన దుకాణాల్లో వ్యవసాయ,టాస్క్ ఫోర్స్ అధికారుల తనిఖీ

## –నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు – ఏడిఏ నరసింహారావు

**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) –**



మండల కేంద్రంలోని విత్తనాలు, ఎరువుల దుకాణాల్లో బుధవారం కొత్తగూడెం ఏడిఏ యు నరసింహారావు ఆధ్వర్యంలో టాస్క్ ఫోర్స్ బృందం తనిఖీలు నిర్వహించారు.జిల్లాలో నకిలి విత్తనాలను అరికట్టడానికి జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ టాస్క్ ఫోర్స్ బృందాలను ఏర్పాటు చేసారు. టాస్క్ ఫోర్స్ బృందం పలు విత్తన ఎరువుల దుకాణాలను తనిఖీ చేసారు. కొత్తగూడెం ఏడిఏ యు నరసింహారావు మాట్లాడుతూ నకిలీ విత్తనాలను అరికట్టేందుకు జిల్లా వ్యాప్తంగా తరచు తనిఖీలు నిర్వహిస్తామని,విత్తన దుకాణదారులు నకిలీ విత్తనాలు,ఎమ్మార్పీ ధరలకు అమ్మకాలు జరిపితే వారి లైసెన్సులు రద్దు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.రైతులు ప్రలోభాలకు లోబడి నకిలీ విత్తనాలను కొనుగోలు చేయవద్దని, విత్తన దుకాణాల్లో విత్తనాల కొనుగోళ్లకు సంబంధించిన రసీదును తప్పనిసరిగా తీసుకోవాలని రైతులకు సూచించారు.ఈ తనిఖీల్లో టాస్క్ ఫోర్స్ సీఐ రమాకాంత్, జూలూరుపాడు సర్కిల్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి,టాస్క్ ఫోర్స్ ఎస్ఐ ప్రవీణ్,మండల వ్యవసాయ అధికారి దీపక్ ఆనంద్ పాల్గొన్నారు.

# ఘనంగా ఎన్టీఆర్ జయంతి

**ఖమ్మం టౌన్ సూర్య మేజర్ న్యూస్**



మే 28 ఖమ్మం నగర కమిటీ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ సర్కిల్ లోని నటసార్వభౌమ నందమూరి తారక రామారావు జయంతి వేడుక ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు తదనంతరం కేక్ కట్ చేసి స్వీట్స్ పంచడం జరిగింది ఈ కార్యక్రమంలో ఖమ్మం పార్లమెంట్ అడాహాక్ కమిటీ సభ్యులు వడ్డేం విజయ్, నగర నాయకులు గుండె పిన్ని నాగేశ్వరావు సౌలం లావణ్య గుడిపూడి నాగేశ్వరరావు నల్లమల శ్రీనివాస్ మంకెన శీను కృష్ణమాచారి తదితరులు పాల్గొన్నారు

# పాలెపు సేవలు చెన్నూరు గ్రామానికి ఆదర్శం

**-అంటున్న చెన్నూరు గ్రామ ప్రజలు, -కవితమ్మను కలిసిన పాలెపు**

**కల్లూరు సూర్య రూరల్ న్యూస్ మే 28 :**

మండల పరిధి చెన్నూరు గ్రామానికి చెందిన మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు చెన్నూరు సొసైటీ అధ్యక్షులు పాలెపు రామారావు అనునిత్యం చెన్నూరు గ్రామ ప్రజలు శ్రేయస్సు కోసమే పరితపిస్తారని గ్రామ ప్రజలు గుసలు వినిపిస్తున్నాయి గ్రామ ప్రజలు ఎటువంటి సమస్య అయినా కూడా అతని సమస్యే అంటూ గ్రామ ప్రజలకు సేవలందిస్తుంటారు ఈ క్రమంలోనే బుదవారం రామారావు యం ఎల్ సీ కవితను హైద్రాబాద్ తన చాంబర్లో కలిచారని తెలిపారు అందులో భాగంగా .పేద ప్రజలకు మంచి చేయాలన్న .



హాస్పిటల్ లో బిల్లు తగ్గించాలన్నచెన్నూరు గ్రామ అభివృద్ధి చేసిన వ్యక్తి సొసైటీ విషయంలో అప్పటి యం ఎల్ ఏ సండ్ర సహకారతో రామారావు ఏర్పాటు చేశారని సొసైటీ గోదాం అభివృద్ధి కి రామారావు సీ సి రోడ్డులు నిర్మించింది రామారావు బీసీ బంధు ద్వారా గొర్రెల పంపిణీ చేయించిన రామారావు చెన్నూరు ప్రభుత్వ హాస్పిటల్ నిర్మించడానికి శ్రమించిన వ్యక్తి రామారావుఎస్సీ కార్పొరేషన్ ద్వారా లోన్లు మంజూరు చేపించింది రామా రావు రైతు సోదరులకు సొసైటీ ద్వారా లోన్లు మంజూరు చేపించింది రామారావు అప్పుల్లో ఉన్న సొసైటీ లాభాల బాటలో తీసుకొచ్చిన టువంటి వ్యక్తి రామారావు చెరువులు పూడిక తీపించిన వ్యక్తి రామారావు శ్మశాన వాటిక నిర్మించింది రామా రావు ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో మంచి కార్యక్రమాలు చేసినటు వంటి వ్యక్తి రామారావు అని గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# వైరాలో ఘనముగా ఎన్టీఆర్ 102వ జయంతి వేడుకలు

**వైరాసూర్యమేజర్ న్యూస్:-**

వైరా మండల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తెలుగు కలమ్మ తల్లి ముద్దుబిడ్డ ఆంధ్రుల ఆరాధ దైవం తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు అధ్యక్షుడు శ్రీ నందమూరి తారక రామారావు 102 వ జయంతి సందర్భంగా పార్టీ నేతలు కార్యకర్తలు అభిమానులు సమక్షంలో వైరా మండల తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు మరియు మాజీ వైరా నియోజకవర్గ ఇన్చార్జి చెరుకూరి చలపతిరావు సురేందర్ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాల వేయగా పార్టీ సీనియర్ నాయకులు మందలపు మధుసూదన్ రావు మరియు కాంతారావు కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు ప్రారంభించారు అనంతరం పార్టీ పార్టీ కార్యకర్తలు ర్యాలీగా బయలుదేరి ఎన్టీఆర్ విగ్రహాలకు పూలమాల వేసి నివాళులర్పించారు, ఈ సందర్భంగా వైరా మండల అధ్యక్షులు కిలార సురేందర్ మాట్లాడుతూ ఎన్టీఆర్ తెలుగు ఆత్మ గౌరవం పట్ల తెలుగుజాతి ప్రపంచ కుటుంబంలో సృష్టించిన మహానీయుడు తెలుగుదేశం పార్టీ ఎన్నటికీ నిలిచి ఉండే విధంగా చేశారు వైరా ఇంచార్జ్ చెరుకూరి చలపతిరావు మాట్లాడుతూ రాబోయే రోజుల్లో ఎన్డీఏ తెలంగాణలో బాగా చేస్తుందని అధికారం వస్తుందని కావున వచ్చే ఎన్నికలు మన సొంతం అవుతాయని ప్రతి కార్యకర్త కంకణబద్ధులైపోరాటం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వైరా



పట్టణ అధ్యక్షులు గొల్లపల్లి శ్రీనివా సరావు, కార్యదర్శి గుండ్ల నాగేశ్వరరావు సీనియర్ నాయకులు మంద లపు మధుసూదన్ రావు, వైరా మండల తెలుగు యువత అధ్యక్షులు పత్తిపాటి సురేష్ తెలుగు మహిళా కార్యదర్శి స్రవంతి, నాయకులు వెంకటేశ్వరావు, ఎస్సీ సెల్ సతీష్ ఉపాధ్యక్షులు అర్జున్ రావు మండల కార్యదర్శి గాలి రామకృష్ణ ఉయ్యూరు అప్పారావు, మోహన్ రావు ప్రతీపు ఉపేందర్ రావు, మురళి శేషు, పాల్గొన్నారు.

# మన ఊరి పిల్లల్ని మన ఊరి ప్రభుత్వ బడిలో చేర్పిద్దాం

**కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)**

మన గ్రామంలోని బడి ఈడు పిల్లలందరినీ మన ఊరి ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి ప్రభుత్వ బడిని కాపాడుకుందాంటూ తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఖమ్మం జిల్లా శాఖ ఆధ్వర్యంలో బుదవారం ప్రచారం నిర్వహించారు. మండలంలోని కొణిజర్ల, తనికెళ్ల, పల్లిపాడు గ్రామాలలో విస్తృతంగా ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ప్రచార జాతను రిటైర్డ్ ఉపాధ్యాయులు యాస సత్యనారాయణ తనికెళ్ల సెంటర్లో ప్రారంభించారు. మన గ్రామం పిల్లలను మన గ్రామం లోని ప్రభుత్వ పాఠశాల లో చేర్పించాలని చేస్తున్న ప్రచార కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పారుపల్లి నాగేశ్వరరావు హాజరై మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో ఇంగ్లీష్ మీడియంలో నాణ్యమైన విద్యా బోధన అందిస్తున్నామని, ఉచితంగా పుస్తకాలు, నోట్ పుస్తకాలు, రుచికరమైన మధ్యాహ్నం భోజనం, అన్ని రకాల మౌలిక సౌకర్యాలు ఆట స్థలాలు, విశాలమైన తరగతి గదులు, మంచి లైబ్రరీ ఐ ఫ్ పి లను వినియోగించి డిజిటల్ విద్యా బోధన చేస్తున్నామన్నారు. మంచి వాతావరణంలో ఒత్తిడి లేని చదువులతో ప్రభుత్వ పాఠశాలలో విద్య అందుతుందని తెలిపారు. గ్రామ ప్రజలందరూ కూడా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులును చేర్పించి ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలని కోరినారు. ప్రైవేట్ పాఠశాలలో వేలాది మంది పిల్లల్లో కొద్దిమందిని మాత్రమే చూపించి వాళ్ళ దగ్గరే నాణ్యమైన విద్యు అందుతుందని ఒక అబద్ధ ప్రచారం చేస్తూ తల్లిదండ్రుల నుంచి లక్షలాది రూపాయలు ఫీజులు వసూలు చేస్తూ వారి మీద ఆర్థిక భారాన్ని వేస్తున్నారని దీనివల్ల కుటుంబాలు ఆర్థికంగా చిన్నాభిన్నమవుతన్నాయి అన్నారు. ఈ జాతాలో జిల్లా కార్యదర్శి డి నాగేశ్వరరావు, జిల్లా కమిటీ సభ్యులు డి శ్రీనివాస్, కొణిజర్ల మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు చిలుకూరి వీరస్వామి,ఏంప్రసాద్ రావు, మండల కమిటీ సభ్యులు ఎస్కే ఖాదర్, శాంతయ్య , విద్యాసాగర్,సిపియం పార్టి మండల కార్యదర్శి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# ఆరోగ్యం జర జాగ్రత్త

**కల్లూరు సూర్య టౌన్ న్యూస్ మే 28 :**



దేశంలో మరలా రోజు రోజుకు కరోనా కేసులు పెరుగుతున్న కారణంగా ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు పాటించాలని కల్లూరు సబ్ ఇన్స్పెక్టర్ D. హరిత అన్నారు. పేరు వంచ ఉన్నత పాఠశాల హిందీ ఉపాధ్యాయుడు గొల్లమందల సురేష్ కుమార్ ఆరోగ్య జాగ్రత్తలు పాటించాలని వ్రాసిన బోర్డులను సబ్ ఇన్స్పెక్టర్ హరిత ఆవిష్కరణ చేశారు. గత కరోనా సమయంలో 18-03-2020 నుండి అప్పటి సబ్ ఇన్స్పెక్టర్ రఫీ ప్రోత్సాహంతో రెండు సంవత్సరాల పాటు ప్రజా సంక్షేమం కోసం సైకిల్ పై ప్రయాణిస్తూ స్వచ్ఛందంగా ప్రచారం నిర్వహించిన సురేష్ ను ఈ సందర్భంగా ఆమె అభినందించారు. ఈ కార్యక్రమం లో స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# 10వ డివిజన్‌లో కమిషనర్ పర్యటన

**సూర్య ప్రతినిధి ఖమ్మం**



బుధవారం నగర పర్యటనలో భాగంగా మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య 10వ డివిజ న్‌లో పర్యటించారు. ఐటి హబ్ వద్ద నుండి నిర్మాణంలో ఉన్న ప్రధాన కాలువను పరిశీలించా రు. కాలువ నిర్మాణ పనులను సమీక్షించిన ఆయన కాలువ వెడల్పు లోతు ఎలా ఉన్నదీ తెలుసుకు న్నారు.నిర్మాణంలో జాప్యం లేకుండా పనులు కొనసాగించాల్సిదిగా అధికారులను ఆదేశించారు. కాలువ నిర్మాణం సమయంలో నీటి ప్రవాహం దిగువకు సాఫీగా వెళ్లేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే, కాలువలో పక్కన ఉన్న విద్యుత్ స్తంభాలను కాలువనిర్మాణానికి అడ్డు రాకుండా పక్కకు తరలించాలని, తద్వారా నిర్మాణానికి ఆటంకం కలగకుండా చూడాలని స్పష్టం చేశారు.అదే విధంగా, ఎక్కడా నీరు ఆగకుండా, ప్రవహించేలా కాలువ నిర్మాణం జరగాలని కమిషనర్ ఆదేశించారు. ఈ పర్యటనలో సంబంధిత డివిజన్ కార్పొరేటర్ గారు, ఇంజనీరింగ్ శాఖ అధికారులు పాల్గొన్నారు.

# సమీక్షా సమావేశంలో పాల్గొన్న మంత్రి సీతక్క, ఎమ్మెల్యే మట్టా రాగమయి



**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో పంచాయతీ రాజ్, గ్రామీణభివృద్ధి, మిషన్ భగీరథ,మహిళా, శిశు, దివ్యంగుల మరియు వయో వృద్ధుల సంక్షేమ శాఖల సమీక్షా సమావేశ కార్యక్రమం లో తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు సీతక్క ,సత్తుపల్లి నియోజకవర్గం శాసనసభ్యులు శ్రీమతి డాక్టర్ మట్టా రాఘమయి దయానంద్ మరియు ఉమ్మడి ఖమ్మం జిల్లా సహచర శాసనసభ్యులు మరియు ప్రభుత్వ ఉన్నత అధికారులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
గురువారం 29 మే 2025

## మానవత్వం చాటుకున్న మేళ్లచెరువు

**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**



ఖమ్మం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయం చైర్మన్ మేళ్లచెరువు వెంకటేశ్వరరావు తన మానవత్వాన్ని మరోసారి ప్రదర్శించారు. కల్లూరు పట్టణం మధిర రోడ్డుకు చెందిన 62 ఏళ్ల కంచర్ల పుల్లారావు ఇటీవల కిడ్నీ వ్యాధితో బాధపడుతూ, వెరికోస్ వేయిన్స్ శస్త్రచికిత్స చేయించుకొని తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాడు. ఈ సందర్భంగా బుధవారం పుల్లారావు శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలోని తన చాంబర్లో చైర్మన్ మేళ్లచెరువు వెంకటేశ్వరరావును కలిసి తన పరిస్థితిని వివరించుకున్నాడు. వెంటనే ఆర్థికసాయం అందించి తన మానవత్వాన్ని చాటుకున్నాడు మేళ్ళచెరువు వెంకటేశ్వరరావు. ఈ ఘటనపై పలువురు మేళ్లచెరువు వెంకటేశ్వరరావుకు అభినందనలు తెలియజేశారు. సమాజంలో మానవత్వానికి జీవం పోసే ఈ విధమైన చర్యలు అందరికీ ఆదర్శంగా నిలవాలని అభిప్రాయపడ్డారు.

## యోగాతో సంపూర్ణ ఆరోగ్యం



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**

యోగాతో సంపూర్ణ ఆరోగ్యం పొందవచ్చని హెూమియోపతి వైద్యులు డాక్టర్ శ్రీనివాస్ నాయక్ అన్నారు. పెనుబల్లి ఆయుష్ విభాగం యోగా దినోత్సవ సంబరాల్లో భాగంగా హెూమియోపతి వైద్యులు డాక్టర్ శ్రీనివాస్ నాయక్ ఆధ్వర్యంలో యోగ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. బుధవారం వి ఎం బంజర్ బస్టాండ్ ఆవరణంలో ప్రయాణికులకు, స్థానిక ప్రజానీకానికి యోగ విశిష్టతను ప్రాముఖ్యతను వివరించారు. యోగాను అనుసరిస్తూ యోగ ద్వారా ఆరోగ్యపరమైన ఉపయోగాలను అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో యోగ మాస్టర్ రామకృష్ణ, హెూమియోపతి వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సి యం రేవంత్ చేతుల మీదుగా అవార్డు అందుకుంటున్న కనకదుర్గ



**కల్లూరు సూర్య టౌన్ న్యూస్ మే 28 :**

మేజర్ గ్రామపంచాయతీ పరిధిలో గల ఖాన్ ఖాన్ పేట లో గురుకుల బాలికల కళాశాల పాఠశాల ప్రిన్సిపాల్ పి కనక దుర్గ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చేతుల మీదుగా బుధవారం సీఎం క్యాంప్ కార్యాలయంలో ఆమె బెస్ట్ అవార్డును అందుకున్నారు అనంతరం ఆమె మీడియాతో మాట్లాడుతూ ఈ అవకాశం కల్పించిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సత్తుపల్లి నియోజకవర్గ మహిళా శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ దంపతులకు తెలంగాణ రాష్ట్ర మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిలకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు.

# సామాజిక సేవా కార్యక్రమాలను విస్తరించడానికి రూ.150 కోట్లు కేటాయించిన మలబార్ గ్రూప్

### -వరల్డ్ హంగర్ డే సందర్భంగా ప్రతిరోజు 70 వేల భోజనాలు పంపిణీ
### -మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ సేవా కార్యక్రమాలను కొనియాడిన తుమ్మల యుగంధర్




**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**

వరల్డ్ హంగర్ డే సందర్భంగా ఖమ్మం నగరంలో మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ ఆకలిని తీర్చడం కోసం ప్రతిరోజు దేశ వ్యాప్తంగా 70,000 మందికి ఆహారం అందించడం కోసం ది హంగర్ ఫ్రీ వరల్డ్ కార్యక్రమాన్ని ప్రారంభించడం సంతోషంగా ఉందని కాంగ్రెస్ సీనియర్ నాయకులు తుమ్మల యుగంధర్ అన్నారు. బుధవారం మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ లో ప్రారంభించిన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. మలబార్ 'హంగర్ ఫ్రీ వరల్డ్' పథకంలో భాగంగా 2025-26 సంవత్సరంలో మొత్తం 2.50 కోట్ల భోజనాలు ఉచితంగా అందించాలని నిర్ణయించారు.'హంగర్ ఫ్రీ వరల్డ్' పథకం ప్రారంభించినప్పటి నుండి, గత 3 ఏళ్లలో, 2.5 కోట్ల భోజనాలు నిరుపేదలకు అందించబడ్డాయి.తమ వార్షిక సి.ఎస్.ఆర్ బడ్జెట్లో 60 శాతం నిధులను, నిరుపేదల ఆకలి తీర్చడం పేదరికాన్ని నిర్మూలించడానికి ఉద్దేశించిన కార్యక్రమాల కోసం మలబార్ గ్రూప్ కేటాయించింది. సేవా కార్యక్రమాల ద్వారా సమాజానికి మంచి చేయాలనే మలబార్ గ్రూపు నిబద్ధతను బలోపేతం చేస్తుంది.భారతదేశంలోని ప్రముఖ వ్యాపార సంస్థ మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ మాతృ సంస్థ అయిన మలబార్ గ్రూప్ తమ సి.ఎస్.ఆర్ కార్యక్రమాల కోసం 2025-26 సంవత్సరానికి గాను రూ.150 కోట్లు కేటాయించింది. ఆరోగ్య సంరక్షణ, విద్య, ఆకలి తీర్చడం పేదరిక నిర్మూలన, మహిళా సాధికారత, పర్యావరణ పరిరక్షణ పేదలకు గృహ నిర్మాణం వంటి అంశాల్లో తమ సామాజిక సేవా కార్యక్రమాలను కొనసాగిస్తుంది. గత 3 సంవత్సరాలలో మొత్తం 2.5 కోట్ల భోజనాలు అందించగా, కేవలం ఈ ఏడాదిలోనే అన్ని భోజనాలు అందించాలనే నిర్ణయం గణనీయమైన పురోగతిని సూచిస్తుంది. నిరుపేదలకు ఆహార భద్రత కల్పించడం పట్ల మలబార్ గ్రూప్ బలమైన నిబద్ధతను సూచిస్తుంది. సంపాదనలో కొంతభాగాన్ని తిరిగి సమాజానికి ఇవ్వడాన్ని మలబార్ గోల్డ్ నిర్ణయం తీసుకున్నది. మే 28వ తేదీని వార్షిక సి.ఎస్.ఆర్ దినోత్సవంగా నిర్ణయించారుబీ స్థిరమైన ప్రభావవంతమైన చర్యల ద్వారా పేదలకు అండగా నిలబడతామని ప్రతిజ్ఞను పునరుద్ఘాటించారు.తాము చేస్తున్న సామాజిక సేవా కార్యక్రమాలు శాశ్వత నిబద్ధతకు ప్రతిబింబం మా వంతు కృషి మేము చేస్తున్నప్పుడు, ఈ మిషన్లో మరికొన్ని సంస్థలు చేరితే అధిక ప్రభావాన్ని సాధించవచ్చు. ఆహార పంపిణీతో పాటు, సుస్థిరమైన మార్పును సాధించే దిశగా ఉత్పత్తిని పెంచడానికి, ఉద్యోగాలను సృష్టించడానికి ఆర్థిక వృద్ధిని ప్రోత్సహించడానికి సమిష్టి ప్రయత్నాలు ఈ సమయంలో ఎంతో అవసరం." అన్నారు.తెలంగాణ ప్రాంతంలో, 2025, మే 28 తేదీన, రోజుకు 2100 భోజనాలు అందించాలనే లక్ష్యంతో మలబార్ గ్రూప్ 'హంగర్ ఫ్రీ వరల్డ్ కార్యక్రమాన్ని ప్రారంభిస్తుంది.హంగర్ ఫ్రీ వరల్డ్' ప్రాజెక్ట్ నిర్వహణకు, ఆధునిక సౌకర్యాలతో కూడిన అత్యాధునిక వంటశాలలు నిర్వహించబడుతున్నాయి, శిక్షణ పొందిన వంట నిపుణులు పరిశుభ్రత పట్ల శ్రద్ధ వహించే సిబ్బంది అంకితభావంతో పని చేస్తున్నారు.విద్య సామాజిక సంక్షేమ పథకం క్రింద, భారతదేశ వ్యాప్తంగా 716 మైక్రో లెర్నింగ్ సెంటర్స్ స్థాపించింది మలబార్ గ్రూప్, వీటి ద్వారా వీధి బాలలకు ప్రాథమిక విద్య పోషకాహారాన్ని అందిస్తోంది. 32,000 మందికి పైగా పిల్లలు ఈ సెంటర్లలో చేరగా, 9,000 మంది బాలలు అధికారికంగా నిర్వహించే పాఠశాలల్లో చేర్పించబడ్డారు. 'థానల్' అనే స్వచ్ఛంద సంస్థ సహకారంతో ఈ ప్రాజెక్ట్ నిర్వహించబడుతోంది. అంతేకాకుండా, 1,14,000 మంది బాలికలకు వారి విద్యాభ్యాసానికి మద్దతుగా స్కాలర్షిప్స్ మంజూరు చేయబడ్డాయి.'గ్రాండ్ హెూమ్స్' అనే కార్యక్రమాన్ని కూడా మలబార్ గ్రూపు ప్రారంభించింది, నిరాశ్రయులైన మహిళలకు ఈ హెూమ్స్ లో ఉచిత వసతి సంరక్షణ అందించడానికి షెల్టర్స్ నిర్మించారు. ప్రస్తుతం బెంగళూరు, కేరళ హైదరాబాద్ లో ఈ హెూమ్స్ ద్వారా కార్యకలాపాలు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు 24 వ డివిజన్ కార్పొరేటర్ కమర్తపు మురళి, ప్రముఖ పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ కూరపాటి ప్రదీప్ ,స్టోర్ హెడ్ ఎం.విష్ణు, అసిస్టెంట్ స్టోర్ హెడ్ నిహాద్, షోరూం మేనేజర్ ఎర్రబోయిన రామారావు తదితరులు పాల్గొన్నారు.

## రాబోయే వర్షాకాలం గురించి సమీక్ష సమావేశం

### - పకృతి వైపరీత్యాల పట్ల అధికారులు అప్రమత్తతో వ్యవహరించాలి
### - మండల మండల ప్రత్యేక అధికారి మధుసూదన్రావు

**కామేపల్లి సూర్య మేజర్ న్యూస్**



ఆకాల వర్షాల వల్ల ప్రకృతి వైపరిత్యా ల వల్ల కలిగే పరిణామాల గురించి కామేపల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయ లో మండల స్పెషల్.ఆఫీసర్ అధ్యక్షతనమండల అధికారుల తో సమావేశం నిర్వహించడం జరిగినదిఈ సమావేశం లోని ముఖ్య అంశాలు,,. అకాల వర్షాల వల్ల. జరాలు, మలేరియా డెంగ్యూ, అతిసార వ్యాధిల గురించి అందుబాటు లో ఆశా వర్కర్లు వుండాలి అని. గ్రామంలో రోడ్డు పక్కన మురుగు నీరు లేకుండా శానిటేషన్, మరుగు దొడ్డు ల విషయంలో మరియు చుట్టూ ప్రక్కన ప్రదేశాలు శుభ్రం గా ఉంచటానికి గ్రామ ల లోని ప్రజల కు అవగాహన కల్పించాలని గ్రామ పంచాయతీ కార్యదర్శి లు అందుబాటు లో వుండాలి అని. చెరువులు కట్టలు తెగకుండా లష్కర్లను అందుబాటు వుండాలి అని గ్రామంలో వున్న ప్రజలకు ఆశా వర్కర్లు, పంచాయతీ కార్యదర్శి, సెక్రటరీ లు,గ్రామంలో టామ్ టామ్ వేయించి ప్రజలను అవగాహన కల్పించాలి అని సమావేశ పరిచినారు, ఈ కార్యక్రమంలో తాసిల్దార్ సుధాకర్. ఎంపీడీవో జి రవీందర్ మండల పంచాయతీ అధికారి పీ ప్రభాకర్ రెడ్డి. ఏపీవో శ్రీ రాణి వెటర్నరీ వైద్య. ఇరిగేషన్ తదితర మండల అధికారులు పాల్గొన్నారు.

## ఎలాంటి ఆపదలోనైన అండగా నిలుస్తున్న మేదరి కుటుంబం

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**



సింగరేణి(కారేపల్లి మే 28) కారేపల్లిలో ఇటివల మృతి చెందిన కుటుంబాని ఎస్సీసెల్ మండల అధ్యక్షులు మేదరి వీరప్రతాప్(టోనీ) కుటుంబం అండగా నిలిచింది.వైరాఎమ్మెల్యే మాలోత్ రాందాస్నాయక్ ఆదేశాల తో బుధవారం కారేపల్లిలోని ఇటివల మృతి చెందిన వడ్డేంపూడి రఘురాం(నాని) కుటుంబానికి రూ.5వేల నగదును విశ్రాంత ఉద్యోగి మేదరి ఎలిజబెత్ రాణి చేతుల మీదిగా అందజేశారు.కారేపల్లిలో ఏ ఆపద వచ్చినా మేదరి కుటుంబం తమ వంతు ఆర్థికంగా,ప్రభుత్వం పరంగా ఆదుకోవటానికి ముందుటున్నారు. గ్రామంలో ఏ పేదవారి కుటుంబంలో ఎలాంటి ఆపద వచ్చిన ఆడుకునే, ఆర్థికంగా ధైర్యం చెప్పే కుటుంబం ఉంది, అంటే ఆ కుటుంబమే (మేదరి వెంకటేశ్వర్లు)లేటు వారి భార్య (ఎలిజిబెత్) రాణి వారి కుటుంబ సభ్యులు ముందుంటారని గ్రామ ప్రజలు చెప్పుకుంటున్నారని వారన్నారు. మంచికి మరో పేరు మేదరి కుటుంబం ఆ కుటుంబం నుంచి వచ్చినటువంటి వ్యక్తే ఈ వీర ప్రతాప్.ఈ సాయం అందించిన మేదరి కుటుంబానికి బాధిత కుటుంబం కృతజ్ఞతలు తెలిపింది.ఈకార్యక్రమంలో మేదరి ఎలిజబెత్ రాణి, సోసైటీ డ్కెరక్టర్ అడ్డగోడ ఐలయ్య, తాజుద్దీన్,కేసగాని రామారావు,తురక రవి,నాగరాజు,శ్రీను,రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# తెలుగు ప్రజల ఆత్మగౌరవ ప్రతీక స్వర్గీయ ఎన్టీఆర్

**– మాజీ ఎంపీ నామ**

**ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్):**




తెలుగు ప్రజల ఆరాధ్య నటుడు, దివంగత సీఎం, విశ్వవిఖ్యాత నటసార్వభౌమ, పద్మశ్రీ డా. నందమూరి తారక రామారావు జయంతిని పురస్కరించుకుని ఆయనను స్మరించుకుంటూ బీఆర్ఎస్ పార్టీ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు ఒక ప్రకటన విడుదల చేశారు. ఎన్టీఆర్ వ్యక్తిత్వం, ఆయన సినీ, రాజకీయ జీవితంలో సాధించిన ఘనతలు నేటికీ ఎందరికో ప్రేరణగా నిలుస్తున్నాయని నామ తెలిపారు. తెలుగు చలనచిత్రరంగానికి ఎన్టీఆర్ అందించిన విశిష్ట సేవలు, రాష్ట్ర ప్రజల కోసం ఆయన చేపట్టిన ప్రజాహిత కార్యక్రమాలు చిరస్మరణీయమని కొనియాడారు. రాజకీయ నాయకుడిగా ఎన్టీఆర్ ఎన్నో సవాళ్లు ఎదుర్కోవటంతో పాటు, ఎన్నో విప్లవాత్మకమైన సంస్కరణలు చేపట్టారన్నారు. తన నాయకత్వంలో ఎన్నో సామాజిక సంక్షేమ పథకాలను అమలు చేసి పేదల జీవితాల్లో వెలుగులు నింపారని గుర్తు చేశారు. పటేల్ పట్వారీ విధానం రద్దు, పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకం తదితర కార్యక్రమాలు పేదల అభిమానాన్ని చూరగొనడమే కాకుండా వారికి ఆర్థికంగా, సామాజికంగా ఎంతో భరోసానిచ్చా యన్నారు. రూ.2 కిలో బియ్యం, జనతా వస్త్రాలు, పేద వారికి గృహ నిర్మాణాలు సహ మధ్యాహ్న భోజన పథకాల ద్వారా సామాజిక న్యాయం అందించారని వివరిం చారు. ఎన్టీఆర్ సేవలను గుర్తించి ఆయనకు భారతరత్న ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతూ 17వ లోక్‌సభలో తాను ఈ విషయాన్ని ప్రస్తావించినట్టు నామ తెలిపారు. "ఎన్టీఆర్‌కు భారతరత్న లభిస్తే అది కేవలం ఒక వ్యక్తికి కాదు ం ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగు ప్రజల ఆత్మగౌరవానికి ఇచ్చిన గుర్తింపు అవుతుంది" అని నామ అభిప్రాయ పడ్డారు. ఎన్టీఆర్ పట్ల తనకున్న గౌరవం, అభిమానంతో ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని అనేక మండలాల్లో ఎన్టీఆర్ %ు% నామ ముత్తయ్య మెమోరియల్ ట్రస్ట్ ద్వారా సేవా కార్యక్రమాలు చేయడం జరిగిందన్నారు. అలాగే ఎన్టీఆర్ భార్య బసవతారకం జ్ఞాపకార్థంగా బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ %ు% రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ స్థాపించి పేదలకు అందుబాటులో ఉండే విధంగా అధునాతన క్యాన్సర్ వైద్యం అందించడం జరుగుతుందని ఈ సందర్భంగా గుర్తుచేశారు. పదిహేనవ లోక్ సభ పార్లమెంట్‌లో ఎన్టీఆర్ విగ్రహం ఏర్పాటు చేయడం కోసం చేసిన పోరాటం ఫలితంగా అది సాకారమైనదని నామ అన్నారు.

# రైతు సంక్షేమంలో రాజీ లేదు

**-రైతు బంధును మరిపిస్తున్న వరి బోనస్, -ఉద్యోగ మేళతో నిరుద్యోగలలో అనందం**

**-మండల కేంద్రంలోని పచ్చిరొట్ట విత్తనాలు పంపిణి చేసిన వైరా ఎమ్మెల్యే .. రాందాస్ నాయక్**

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**




సింగరేణి (కారేపల్లి మే28)రైతు సంక్షేమం విషయంలో తెలంగాణ ప్రభుత్వం రాజీ లేకుండా పని చేస్తుందని వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్‌నాయక్ అన్నారు. బుధవారం కారేపల్లి సోసైటీ కార్యాలయంలో పచ్చిరొట్టవిత్తనాల పంపిణి కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా సోసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు ఆధ్యక్షతన జరిగిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ... రైతు పండించిన వరి ధాన్యానికి ఇస్తున్న బొనస్, రైతు భరోసా పెట్టుబడి పదకాన్ని మరిపిస్తుందన్నారు. ఖరీఫ్ సీజన్‌లో కారేపల్లి మండలంలో 289 మంది రైతులకు రూ.73.60 లక్షల వరి బోనస్ రూ.500 వారి ఖాతాలలో జమ చేయటం జరిగిందన్నారు. రభీ సీజన్‌లో సైతం బోనస్ జమ కార్యక్రమం నడుస్తుందన్నారు. మండలంలో 5249 మంది రైతులకు రూ.46.19 కోట్లు రుణమాఫీ జరిగిందన్నారు. రైతు భరోసా క్రింద ఇప్పచి వరకు 1500 మంది రైతులకు గాను రూ. 12.78 కోట్లు జమ అయ్యాయని తెలిపారు. రాష్ట్రం ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న రైతు సంక్షేమ విషయంలో రాజీ లేకుండా పని చేస్తుందన్నారు. వైరాలో నిర్వహించిన ఉద్యోగ మేళతో నిరుద్యోగుల కండ్లలో అనందం తనకు సంతృప్తినిచ్చిందన్నారు. ఉద్యోగ మేళాకు 12వేల మంది హాజరుకాగా 4050 మందికి రూ.15 వేల నుండి రూ.60 వేల జీతభత్యాలు గల ఉద్యోగాలు ఇప్పించటం జరిగిందన్నారు. ఏడాదిన్నర పాలనలో ప్రతి ఇంటికి సంక్షేమ ఫలాలు ఇవ్వటమే లక్ష్యంగా పని చేసినట్లు తెలిపారు. పథకాలు రాని వారు నిరుత్సహ పడాల్సి అవసరం లేదని వారికి కూడా పథకాలు ఫలాలు అందిస్తామని హామీ ఇచ్చారు. రసాయన ఎరువుల వాడకంతో వాతావరణ పరంగానే కాక మానవ ఆరోగ్యపరంగా ఎన్నో అనార్థాలు ఉన్నాయన్నారు. రసాయన ఎరువు వాడకం తగ్గించి దానికి సమానమైన జీవరాసాయన ఎరువులను ఉత్పత్తి చేసే జిలుగు, జనుము, పెసర వంటి పచ్చిరొట్ట ను సాగు చేయాలన్నారు. పచ్చి రొట్ట ఎరువును ప్రోత్సహించటానికి 50శాతం సబ్సిడీతో విత్తనాలు అందించటం జరుగుతుందని దీనిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో వైరా ఏడీఏ తుమ్మలపల్లి కరుణశ్రీ, ఎంపీడీవో జి.సురేందర్, డీప్యూటీ తహసీల్దార్ వెంకటేశ్వర్లు, ఏవో బీ.అశోక్‌కుమార్, సోసైటీ డైరక్టర్లు అడ్డగోడ ఐలయ్య, దేగల ఉపేందర్, కొత్తురి రామారావు, మర్సకట్ల రోషయ్య, మాజీ ఎంపీపీ బానోత్ దేవ్లానాయక్, పగడాల మంజుల,మాజీ సోసైటీ చైర్మన్ ఈసాల నాగేశ్వరరావు,కార్యదర్శి బొల్లు హనుమంతరావు,సురేందర్‌మనియార్, పొలగాని శ్రీనివాస్,ఎండీ.యాకూబ్ అలీ, మాలోత్ కిషోర్ పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల పట్టాలను లబ్ధిదారులకు అందించిన

**-వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల**

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**



మండల పరిధిలోని రాజేశ్వరపురం రైతు వేదిక లో జరిగిన కార్యక్రమంలో కొనాయిగూడెం,శంకరగిరి తండా,ముఠాపురం, అమ్మగూడెం గ్రామాలకు చెందిన అర్హులైన వారికి మంజూరైన ఇందిరమ్మ ఇళ్లపట్టాలను రెవెన్యూ గృహ నిర్మాణం,సమాచార శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి సూచన మేరకు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఇందిరమ్మ ప్రభుత్వం లో పేద ప్రజల సొంతింటి కల నెరవేరు తుందన్నారు. ఇందిరమ్మ ఇళ్ళు మంజూరైన వారు వేగంగా పూర్తి చేసుకోవాలని ఆయన సూచించారు .ప్రజా ప్రభుత్వం లో ప్రజలందరూ ఆనందంగా ఉన్నారని ఆయన తెలిపారు. ఇప్పటికే కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేస్తుందని ఆయన పేర్కొన్నా రు. మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి పాలేరు నియోజకవర్గాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తున్నారని ఆయన అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వం అందించే పథకాలు అందుతాయని ఆయన అన్నారు . ఈకార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ శాఖమూరి రమేష్,కాంగ్రెస్ జిల్లా నాయకులు కొడాలి గోవిందరావు,పెంటమళ్ళ పుల్లమ్మ,నేలకొండపల్లి తహశీల్దార్ వెంకటేశ్వర్లు, ఎంపీడీఓ యర్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## జ్ఞాపకార్థం ఆదరణ సేవ ఫౌండేషన్‌లో అన్నదానం

**మధిర, సూర్య మేజర్ న్యూస్:**




మధిర పట్టణం సుశీల డిగ్రీ కాలేజ్ రోడ్ లో ఆదరణ సేవ ఫౌండేషన్ లో కీర్తిశేషులు ములకలపల్లి విశ్వనాథం జ్ఞాపకార్థం వారి కుమారుడు కోడలు ములకలపల్లి వెంకటరమణ, మాలతి మనవడు రేవంత్ మణి తేజ్ మనవరాళ్లు శ్రీ సాయి దివ్య రుత్విక లు బుధవారం వృద్ధులకి మతిస్థిమితం లేని వారికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదరణ ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు నిస్సికీర్తిశేషులు ములకలపల్లి విశ్వనాథం కుటుంబ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఎవరైనా అన్నదానం కార్యక్రమం నిర్వహించాలనుకొనేవారు మధిర రెస్క్యూ టీం ఆదరణ ఫౌండేషన్ 9963115303 సంప్రదించగలరు.

## మా ఇంటి మణిదీపం కార్యక్రమం

**-బాలికల సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత**

**– తిరుమలయపాలెం ఐసిడిఎస్ ఎ సి డి పి ఓ రత్నకుమారి**



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

మండల పరిధిలోని ముఠాపురం గ్రామంలోమా ఇంటి మణిదీపం కార్యక్రమం నిర్వహించారు. ఆడపిల్లకు జన్మనిచ్చిన తల్లిదండ్రులు నాగలక్ష్మి-సురేష్ ఇంటికి అధికారులు వెళ్లి వారిని అభినందించారు. అనంతరం వారిని ఘనంగా సన్మానించి స్వీట్లు,పండ్లు అందజేసి చిన్నారి ని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమా నికి ముఖ్యఅతిథిగా హాజరైన ఈ సిడిపిఓ రత్నకుమారి మాట్లాడుతూ... బాలికల సంరక్షణ ప్రతి ఒక్కరు బాధ్యత అన్నారు. అమ్మాయిలు పుడితే భారం అని అనేక కుటుంబాలు భావిస్తున్నాయని మగపిల్లల తో సమానంగా ఆడపిల్లలను పెంచాలని అన్నారు. ప్రతి ఇంట్లో ఒక ఆడపిల్ల ఉండాలని వారిపై వివక్షను రూపుమాపాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమం లో సూపర్వైజర్ లక్ష్మి కుమారి, అంగన్వాడీ టీచర్స్,పిల్లల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## మదన్ లాల్‌కు నివాళులర్పించిన తుమ్మల



**సూర్య ప్రతినిధి ఖమ్మం**

రఘునాథపాలెం మండలం ఈర్లపూడి గ్రామంలో బుధవారం వైరా నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే బానోత్ మదన్ లాల్ పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు తెలియజేశారు.

# బూత్‌స్థాయి నుంచి బిజెపిని బలోపేతం చేయాలి..

## -నియోజకవర్గ ముఖ్యనాయకుల సమావేశంలో నియోజకవర్గ కన్వీనర్ ఏలూరి నాగేశ్వరావు



**మధిర, సూర్య మేజర్ న్యూస్:**
బూత్ స్థాయిలో బీజేపీని బలోపేతం చేయాలని ఆ పార్టీ నియోజకవర్గ కన్వీనర్ ఏలూరు నాగేశ్వరావు అధ్యక్షతన బుధవారం స్థానిక పార్టీ కార్యాలయంలో మధిర నియోజకవర్గ ముఖ్య నాయకులతో సమీక్ష సమావేశం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి నున్నా రవికుమార్, జిల్లా శక్తి కేంద్ర ప్రముఖ్ మందడపు సుబ్బారావు,సహ ప్రముఖ్ జ్వాలా నరసింహారావు, రాష్ట్ర ఎస్సీ మోర్చా కార్యదర్శి పెరుమాళ్లపల్లి విజయరాజు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జరగబోయే స్థానిక ఎన్నిలను దృష్టిలో పెట్టుకోని ప్రతి కార్యకర్త బూత్ స్థాయిలో పార్టీని బలోపేతం చేసేందుకు కృషిచేయాలన్నారు.సంస్థాగతంగా బలంగా ఉన్నప్పుడే ఎన్నికలలో ఆశించిన ఫలితాలు వస్తాయని వారు తెలిపారు. ప్రజా సమస్యలు పై ద్రుష్టి పెట్టి ప్రజల పక్షాన పోరాటం చెయ్యాలని, కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు అందేలా ప్రతి ఒక్క కార్యకర్త పని చెయ్యాలని సూచించారు. ప్రతి మండలంలో శక్తి కేంద్ర ఇంచార్జి ప్రముఖ్ లను ఏర్పాటు జరగాలని కోరారు. పటిష్టమైన కమిటీలు ఏర్పాటు చెయ్యాలని,స్థానిక ఎన్నికల్లో గెలుపే ధ్యేయం గా మండల అధ్యక్షులు బూత్ అధ్యక్షులు కార్యకర్తలు పని చెయ్యాలని సూచించారు.ఈ కార్యక్రమములో జిల్లా కార్యదర్శి చిలివేరు సాంబశివరావు, జిల్లా ఉపాధ్యక్షులు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు గుగులోతు నాగేశ్వరావు,జిల్లా నాయకులు అనగాని రామారావు, జిల్లా కార్యవర్గ సభ్యులు కుంచం కృష్ణారావు, ఎర్రుపాలెం మండల అధ్యక్షులు కృష్ణారావు, బోనకల్లు జిల్లా ఎస్సీ మోర్చా ఉపాధ్యక్షులు తాళ్లూరి సురేష్,జిల్లా ఓబీసీ మోర్చా నాయకులు జంపాల రవి, జిల్లా నాయకులు గుండా చంద్రశేఖర్ రెడ్డి,వీరపనేని అప్పారావు,సీనియర్ నాయకులు యోగేశ్వరావు,మీనుగు శంకర్, జడ కృష్ణ, సీనియర్ నాయకులు కృష్ణ రెడ్డి,నున్నా వెంకయ్య,ముదిగొండ ప్రధాన కార్యదర్శి మెట్టెల వినయ్ వివిధ హోదా ల్లో ఉన్న నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# రైతులు ఆయిల్ పామ్ వంటి లాభసాటి పంటలను సాగు చేయాలి....

-జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, -ఆయిల్ పామ్ పంట లాభాలపై రైతులకు విస్తృతంగా అవగాహన కల్పించాలి

-పంటల మార్పిడి విధానంతో అకాల వర్షాల నష్టాలను తగ్గించవచ్చు.

-రైతులకు సాగు లాభాలు పెంచడమే లక్ష్యంగా అధికారులు పని చేయాలి.

-బల్లేపల్లి లో పర్యటించి ఆయిల్ పామ్ పంటలను రైతులతో కలిసి పరిశీలించిన జిల్లా కలెక్టర్







**ఖమ్మం (సూర్య బ్యూరో):**
పంట మార్పిడి విధానంతో అకాల వర్షాల నష్టాలను తగ్గించవచ్చని, అనుకోకుండా వచ్చే వానాల వల్ల ఇబ్బందులు లేని ఆయిల్ పామ్ వంటి లాభాసాటి పంటను రైతులు సాగు చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.బుధవారం జిల్లా కలెక్టర్, ఖమ్మం అర్బన్, రఘునాధపాలెం మండలాల్లో పర్యటించారు. బల్లేపల్లి లోని కుర్ర మహేష్ రైతుకు చెందిన పామాయిల్ పంటను స్థానిక రైతులతో కలిసి జిల్లా కలెక్టర్ పరిశీలించారు. పామాయిల్ పంట సాగు చేయాలనే ఆలోచన మొదట ఎలా వచ్చింది, పంట సాగు కు ఏలాంటి జాగ్రత్తలు చర్యలు పాటించారు. ఈ పంటల పైన సంతప్తిగా ఉందా, మంచి దిగుబడి వచ్చిందా, ఇక్కడికి వచ్చిన ఇతర రైతులకు పామాయిల్ పంట వేసుకోవాలని ప్రోత్సహిస్తావా అంటూ మహేష్ తో కలెక్టర్ సంభాషించారు. ఐదు ఎకరాలు పామాయిల్ పంట వేశాను అన్ని 4వ సంవత్సరంలో ఎకరానికి నాలుగు టన్నుల చొప్పున పంట దిగుబడి వచ్చిందని, గిట్టుబాటు ధర మంచిగా ఉందని, తక్కువ నీరు, తక్కువ కూలీలతో పామాయిల్ మంచిగా ఉంటుందని మహేష్ రైతు వివరించారు. ఆయిల్ పామ్ తోటను రైతులతో కలిసి తిరుగుతూ అంతర పంటలు, ఇతర సమస్యలపై పంట పొలం గట్టు వద్ద రైతులతో కూర్చొని జిల్లా కలెక్టర్ ముచ్చటించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, ఖమ్మం జిల్లాలో లాభదాయక ఆయిల్ పామ్ పంటను అధిక సంఖ్యలో రైతులు సాగు చేయాలని, ఆ దిశగా జిల్లా యంత్రాంగం చిత్తశుద్ధితో కృషి చేస్తుందని అన్నారు. ఆయిల్ పామ్ పంట సాగు వల్ల చాలా లాభాలు ఉంటాయని, అంతర్ పంటల ద్వారా మొదటి 3 సంవత్సరాలు ఆదాయం వస్తుందని, ఆయిల్ పామ్ పంట దిగుబడి ప్రారంభమైన తర్వాత సంవత్సరానికి లక్షకు తగ్గకుండా రైతులు ఆదాయం సంపాదిస్తారని అన్నారు.ఆయిల్ పామ్ పంట వేసేందుకు ప్రభుత్వం మొక్కల సబ్సిడీ, డ్రిప్ ఇరిగేషన్ సదుపాయ కల్పనకు సబ్సిడీ, మొదటి నాలుగు సంవత్సరాల వరకు అంతర్ పంట పెట్టుబడులకు కొంత సబ్సిడీని ప్రభుత్వం అందిస్తుందని అన్నారు. ఆయిల్ పామ్ పంట ద్వారా రైతులు బాగు పడతారని, 4 సంవత్సరాల నుంచి ఆయిల్ పామ్ పంట వల్ల ఆదాయం రావడం ప్రారంభమవుతుందని, 7వ సంవత్సరం నుంచి పూర్తిస్థాయి పంట వస్తుందని, రైతులకు అద్భుతంగా ఆదాయం లభిస్తుందని, పరిసరాలలోని ఇతర రైతులు కూడా ఆయిల్ పామ్ పంట సాగు చేసేలా అధికారులు ప్రోత్సహించాలని కలెక్టర్ తెలిపారు. గోద్రెజ్ ఆగ్రోవెట్ లిమిటెడ్ ద్వారా ఆయిల్ పామ్ పంట వంద ఎకరాలలో క్లస్టర్ ఉంటే రైతులకు లాభం అయ్యే విధంగా రైతుల వద్ద కొనుగోలు చర్యలు చేపడతామని అన్నారు. వాతావరణంలో మార్పుల కారణంగా వేసిన పంట వలన రైతులు నష్టపోతున్నారని, రైతులు ఏ పంట పండించాలనే అంశంపై విస్తృతంగా చర్చ పెట్టుకోవాలని కలెక్టర్ సూచించారు. ప్రత్యామ్నాయ పంటలపై రైతులు అవగాహన కల్గి ఉండాలని, పంటల మార్పిడి పై అవసరమైన సహాయ, సహకారాలు, జిల్లా అధికారులు అందిస్తారని కలెక్టర్ భరోసా ఇచ్చారు. నూతన సాగు పద్ధతులు మొదటి పెద్ద రైతుల ద్వారా అమలు చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యానవన అధికారి ఎం.వి. మధుసూదన్, హెచ్వో నగేష్, రఘునాథపాలెం ఎవో కిషోర్ బాబు, ఆగ్రో వెట్ లిమిటెడ్ మేనేజర్ ఏ. రామకృష్ణ సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే మదన్ లాల్ మృతికి పలు సంఘాల సంతాపం



**ఖమ్మం (సూర్య బ్యూరో):**
గుండెపోటుతో మృతి చెందిన వైరా మాజీ ఎమ్మెల్యే మదన్ లాల్ కు పలు సంఘాలు సంతాపం ప్రకటించాయి. ఆయన కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపాయి. మదన్ లాల్ మృతి బంజారా జాతికి తీరని లోటు అని ఈ సందర్భంగా ఆయా సంఘాల నాయకులు పేర్కొన్నాయి. మదన్ లాల్ భౌతికకాయాన్ని సందర్శించి , ఆయా సంఘాల నాయకులు శ్రద్ధాంజలి ఘటించి , నివాళులర్పించారు. మదన్ లాల్ అంతిమయాత్రలు పాల్గొని , తుది వేడుకోలు పలికారు. లంబాడి హక్కుల పోరాట సమితి - నంగారా బేరి రాష్ట్ర ఉపాధ్యక్షుడు బానోతు బద్రు నాయక్ మాట్లాడుతూ సర్పంచ్ గా , ఎమ్మెల్యేగా మదన్ లాల్ చేసిన సేవలను కొనియాడారు. మదన్ లాల్ భౌతిక కాయ సందర్శనకు టిఆర్ఎస్ అధిష్టానం నుంచి ఎవరు రాకపోవడం విచారకరమన్నారు. మదన్ లాల్ అంతిమయాత్రను అధికారికంగా నిర్వహించకపోవడం బాధాకరమన్నారు. త్వరలో జిల్లా వ్యాప్తంగా మదన్ లాల్ సంస్మరణ సభలను నిర్వాహిస్తామని ప్రకటించారు. నివాళులు అర్పించిన వారిలో ఎల్ హెచ్ పి ఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు రవీందర్ నాయక్ , పాలేరు ఇంచార్జ్ వీరన్న నాయ క్ , బహుజన జేఏసీ నాయకులు నాగేశ్వరరావు నాయక్ ,సంజీవరావు, రవి ,శ్రీనివాస్, నరేష్ ,రాము, నాగరాజు , వీరనారీమణుల ఆశయ సాధన సమితి జిల్లా అధ్యక్షురాలు భూక్య ఉపేంద్రబాయి, జిల్లా గౌరవ సలహాదారులు కే. లక్ష్మి , నాయకులు బి. జ్యోతి, త్రివేణి, విజయ, లలిత, సరోజిని , కవిత, చందు , సుధా తదితరులు ఉన్నారు.

# మహిళ మిస్సింగ్...

## -పోలిస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసిన తల్లిదండ్రులు...



**వైరా టౌన్(సూర్య న్యూస్):-**
వైరా షారోన్ చర్చికి ప్రార్థన కోసం వచ్చిన మట్టే కళ్యాణి వయసు 25 సంవత్సరాలు, ఆమె కూతురు రుతిక వరసు 5 సంవత్సరాలు, కనిపించకపోవడంతో ఆమె తండ్రి మట్టే రాములు వైరా పోలిస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు .తిరుమలయపాలెం మండలం జూపెడ గ్రామానికి చెందిన మట్టే కళ్యాణి కి గత కొన్ని రోజుల నుంచి మానసిక పరిస్థితి బాగోలేక ఖమ్మం లోని మానసిక వైద్యశాలలో మరియు దర్గాల వద్ద చూపించిన తగ్గలేదని దానితో బుధవారం వైరా లోని షారోన్ చర్చికి ప్రార్థన చేపిద్దామని తల్లిదండ్రులు తీసుకొని వచ్చారు, చర్చిలో ప్రార్థన కి హాజరైన కళ్యాణి సాయంత్రం నాలుగు గంటల సమయంలో తన కూతురితో బయటికి వెళ్లింది, కొద్దిసేపటికి గమనించిన తల్లిదండ్రులు బయటకు వచ్చి వెతుకులాడుగా ఎక్కడ కనిపించలేదు ,చర్చి పరిసర ప్రాంతాల్లో ఉన్నవారు ఆటో ఎక్కి తల్లాడ వైపు వెళ్లిందని చెప్పినట్లు వారు తెలిపారు, కళ్యాణి పింక్ డ్రెస్ బ్లాక్ లెగ్గిన్ దుస్తులు ధరించి ఉంది. వివరాలు తెలిసినవారు వైరా పోలీసులకు ఈ నెంబర్ల ద్వారా వైరా ఏసిపి:87126 59146, వైరా సిఐ: 87126 59147వైరా ఎస్సై 87126 59148, సమాచారం అందించగలరు.

సూర్య
www.suryaa.com
గురువారం 29 మే 2025

# రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలకు ఘనంగా ఏర్పాట్లు.....

**-అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి**
**-ప్రతిష్టాత్మక పథకాలను వివరిస్తూ స్టాల్స్ ఏర్పాటు**
**-రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల ఏర్పాట్లపై సమావేశం నిర్వహించిన అదనపు కలెక్టర్**



ఖమ్మం (సూర్య బ్యూరో): జిల్లాలో నిర్వహించు రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలకు ఘనంగా ఏర్పాట్లు చేయాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి అధికారులను ఆదేశించారు. బుధవారం అదనపు కలెక్టర్, కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల ఏర్పాట్లపై డిఆర్వో ఏ. పద్మశ్రీ తో కలిసి అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో వివిధ ప్రభుత్వ శాఖల ద్వారా ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న వివిధ కార్యక్రమాలు వివరిస్తూ స్టాల్స్ ఏర్పాటుకు సిద్ధం చేయాలని అన్నారు. గ్రామీణ అభివృద్ధి శాఖ ఏర్పాటు చేసే స్టాల్ లో ఇందిరా డెయిరీ వివరాలను తెలియజేయాలని అన్నారు. సంక్షేమ శాఖ పరిధిలో ఏర్పాటు చేసే స్టాల్ లో ఇందిరా సౌర గిరి జల వికాసం, రాజీవ్ యువ వికాసం పథకాలను వివరించాలని అన్నారు. రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలకు మినిట్ టు మినిట్ కార్యక్రమ ప్రణాళిక ప్రకారం సిద్ధం చేయాలని అన్నారు. జిల్లాలోని ప్రతి శాఖకు చెందిన అధికారులు, సిబ్బంది వేడుకలకు తప్పనిసరిగా హాజరు కావాలని అదనపు కలెక్టర్ తెలిపారు. రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలకు సంబంధించి ఫ్లాగ్ ఏర్పాట్లు, గ్రౌండ్ సిద్ధం చేయడం మొదలగు ఏర్పాట్లు పోలీస్ శాఖ, రెవెన్యూ శాఖ అధికారులు సమన్వయంతో పూర్తి చేయాలని అన్నారు. రాష్ట్ర అవతరణ వేడుకల డయాస్, సీటింగ్ ఏర్పాట్లు పకడ్బందీగా పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రోటోకాల్ ప్రకారం సీటింగ్ ఏర్పాట్లు చేయాలని, దీనిని అప్రమత్తంగా నిర్వహించాలని అన్నారు. వేడుకల వద్ద వైద్య బృందాలచే వైద్య శిబిరం ఏర్పాటు చేయాలని, అవసరమైన మేర త్రాగు నీటి సరఫరా ఏర్పాటు చేయాలని అదనపు కలెక్టర్ తెలిపారు. వేడుకలకు ఆహ్వాన పత్రికలు ప్రోటోకాల్ ప్రకారం ప్రతి ఒక్కరికీ అందాలని అన్నారు. ముఖ్య అతిథి గౌరవ వందనం, ఇతర బందోబస్తు ఏర్పాట్లు పకడ్బందిగా చేయాలని అన్నారు. అవతరణ దినోత్సవ వేడుకల సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలు ఘనంగా నిర్వహించాలని అన్నారు. రాష్ట్ర అవతరణ పోరాటాల సందేశం ప్రతిబింబించేలా సాంస్కృతిక కార్యక్రమాలు జరగాలని అన్నారు. 25 నిమిషాలు పాటు సాంస్కృతిక కార్యక్రమాలు జరిగేలా చూడాలని అన్నారు. అవతరణ వేడుకలకు పబ్లిక్ అడ్రస్ సిస్టం అర్బన్ తహసిల్దార్ ఏర్పాటు చేయాలని అన్నారు. పాత్రికేయులకు ప్రత్యేక గ్యాలరీ ఏర్పాటు చేయాలని అన్నారు. వానాకాలం దృష్టిలో ఉంచుకొని ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో డ్రెయిన్ లను క్లియరెన్స్ కోసం ఎక్కడైనా ఇబ్బందులు ఉంటే వెంటనే క్లియర్ చేయాలని, ప్రజలకు ఫిర్యాదుల నమోదు కోసం కంట్రోల్ రూమ్ నెంబర్ ఏర్పాటు చేయాలని మున్సిపల్ అసిస్టెంట్ కమీషనర్ షఫీ ఉల్లాను అదనపు కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా అధికారులు, పోలీసు, కలెక్టరేట్ ఏ.ఓ. అరుణ, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి మండల కేంద్రంలో దివ్యాంగ మహిళల చే షీ రాక్స్ సెంటర్ల ఏర్పాటు.....

**-జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**
**-మహిళల ఆర్థిక ఉన్నతిని కాంక్షిస్తూ జిరాక్స్ సెంటర్ల కేటాయింపు**
**-రఘునాథ పాలెం తహసిల్దార్ కార్యాలయం ఆవరణలో షీ రాక్స్ సెంటర్ ను ప్రారంభించిన జిల్లా కలెక్టర్**





ఖమ్మం (సూర్య బ్యూరో): ప్రతి మండల కేంద్రంలో దివ్యాంగ మహిళలచే షీ రాక్స్ సెంటర్ ఏర్పాటు చేసామని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. బుధవారం రఘునాథ పాలెం మండల తహసిల్దార్ కార్యాలయ ఆవరణలో ఇందిరా మహిళా శక్తి పథకం లో మహిళల అర్థిక ఉన్నతిని కాంక్షిస్తూ గార్లపాటి రమాబాయి కి మంజూరైన షీ రాక్స్ సెంటర్ ను జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ మహిళలకు ఆర్థిక భద్రత కల్పిస్తూ, దివ్యాంగులకు ఉపాధి కల్పించేలా షీ రాక్స్ పేరిట ప్రభుత్వ కార్యాలయాల వద్ద కంప్యూటర్ తో కూడిన జిరాక్స్ సెంటర్ల ఏర్పాటుకు నిర్ణయం తీసుకున్నామని, ఇందులో భాగంగా రఘునాథ పాలెం మండలం తహసిల్దార్ కార్యాలయం వద్ద షీ రాక్స్ సెంటర్ ప్రారంభించడం సంతోషంగా ఉందని అన్నారు. తహసిల్దార్, ఎంపిడిఓ కార్యాలయాల వద్ద జిరాక్స్ షాపు కు మంచి డిమాండ్ ఉందని, దివ్యాంగులకు సౌకర్యవంతంగా ఉపాధి పొందే అవకాశం ఉందని అన్నారు. సిటిజన్ సర్వీస్ సెంటర్, స్కానింగ్, నామినేషన్ వంటి సౌకర్యాలతో భవిష్యత్తులో విస్తరణకు కూడా అవకాశం ఉంటుందని అన్నారు. సిటిజన్ సర్వీస్ సెంటర్, జిరాక్స్ షాపులను ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం క్రింద దివ్యాంగులైన మహిళలకు ప్రతి మండల కేంద్రంలో తహసిల్దార్, ఎంపిడిఓ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో ముందుగా దివ్యాంగులకు కేటాయించి జిరాక్స్ కేంద్రాలు ప్రారంభిస్తామని, అనంతరం దశల వారీగా మహిళలకు జన సంచారం అధికంగా ఉండే ప్రాంతాలలో షీ రాక్స్ సెంటర్ లను కేటాయిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్డీవో సన్యాసయ్య, రఘునాథ పాలెం మండల తహసిల్దార్ శ్వేత, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# లాభసాటి వ్యాపార యూనిట్ల గ్రౌండింగ్ కు పటిష్ట కార్యాచరణ అమలు.....

**-జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, -లబ్దిదారులకు వ్యాపార నైపుణ్యాలపై సంపూర్ణ శిక్షణ**
**-జూన్ 2 నాడు యువ వికాసం లబ్దిదారులకు ప్రొసీడింగ్స్ పంపిణీ**
**-రాజీవ్ యువ వికాసం అమలుపై డిప్యూటీ సీఎం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్**








ఖమ్మం (సూర్య బ్యూరో): రాజీవ్ యువ వికాసం పథకం క్రింద లాభసాటి వ్యాపార యూనిట్ల గ్రౌండింగ్ జరిగేలా పటిష్ట కార్యాచరణ అమలు చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. బుధవారం రాజీవ్ యువ వికాసం అమలు పై డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర బీసీ సంక్షేమ, రవాణా శాఖల మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు హైదరాబాద్ లోని సచివాలయం నుంచి అన్ని జిల్లా కలెక్టర్ లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టర్ క్యాంప్ కార్యాలయం నుంచి జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ పాల్గొన్నారు. రాజీవ్ యువ వికాసం పథకం అమలుకు సంబంధించి లబ్దిదారుల ఎంపిక, లాభదాయకమైన స్వయం ఉపాధి యూనిట్ ఎంపిక, నైపుణ్య శిక్షణ అందించడం, యూనిట్ గ్రౌండింగ్ తర్వాత పర్యవేక్షణ వంటి పలు అంశాల గురించి డిప్యూటీ సీఎం చర్చించి పలు సూచనలు జారీ చేశారు. యువ వికాసం పథకం క్రింద వచ్చే సహాయంతో యువత వ్యాపారం చేసి లబ్ది పొందాలని, యువతను వ్యాపార వేత్తలుగా మార్చేలా ప్రభుత్వం పెట్టే ప్రతి పైసా పెట్టుబడి ఎలా పనిచేస్తుందో రెగ్యులర్ గా మానిటరింగ్ చేయాలని డిప్యూటీ సీఎం తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సంబంధిత అధికారులతో మాట్లాడుతూ జూన్ 2న ఎంపిక చేసిన లబ్దిదారులకు రాజీవ్ యువ వికాసం ఉపాధి యూనిట్ మంజూరి పత్రాలను అందజేయాలని అన్నారు. జూన్ 2 నాడు మంజూరు చేసే లబ్దిదారులలో అన్ని వర్గాలకు చెందిన వారు ఉండేలా చూడాలని, జూన్ నుంచి ప్రతి నెలా యువ వికాసం యూనిట్ గ్రౌండింగ్ కు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాల వారీగా లబ్దిదారులకు శిక్షణా కార్యక్రమాలను ఏర్పాటు చేయడానికి కార్యాచరణ రూపొందించాలని అన్నారు. ఈ సమావేశంలో డిఆర్డీవో సన్యాసయ్య, బీసీ సంక్షేమ అధికారిణి జి. జ్యోతి, ఎస్సి కార్పొరేషన్ ఇడి నవీన్ బాబు, మైనార్టీ సంక్షేమ అధికారి పురందర్, జిల్లా గిరిజన అభివృద్ధి అధికారిణి విజయలక్ష్మి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ జయంతి సందర్భంగా ఖమ్మం జిల్లా కార్యాలయం లోని అన్న విగ్రహానికి పూలమాలలేసి నివాళులర్పించిన: డాక్టర్ మురళి



ఖమ్మం (సూర్య బ్యూరో): తెలుగుదేశంపార్టీ వ్యవస్థాపకులు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి విశ్వ విఖ్యాత నట సార్వభౌమ స్వర్గీయ పద్మశ్రీ డాక్టర్ నందమూరి తారక రామారావు 102వ జయంతి సందర్భంగా తెలుగు రాష్ట్రాల్లో పలుచోట్ల జయంతి ఉత్సవాలు నిర్వహించారు దీనిలో భాగంగా ఎన్టీఆర్ అభిమాని స్థానిక తెలంగాణ హాస్పిటల్ న్యూరో సర్జన్ డాక్టర్ మురళి టిడిపి శ్రేణులకు శుభాకాంక్షలు తెలుపి మాట్లాడుతూ... తెలుగుదేశంపార్టీ పాలనలో స్వర్గీయ ఎన్టీఆర్ తెలుగు రాష్ట్రాలకు ముఖ్యమంత్రిగా చేసిన సేవలను కొనియాడారు. వీరి వెంట తెలంగాణ హాస్పిటల్ పిఆర్ఓ దాసరి శ్రీను, కరాటే వేణు, జమ్మి వీరబాబు, తదితరులు ఉన్నారు.

# ఆలయ అభివృద్ధి పనులు సకాలంలో పూర్తి చేయాలి....

**-డిప్యూటీ సి.ఎం. భట్టి విక్రమార్క మల్లు**
**-ఆలయ అభివృద్ధి కోసం 4 కోట్ల 74 లక్షల 50 వేల రూపాయలు మంజూరు**
**-స్వామి ఆశీస్సులతో ప్రజా సంక్షేమ కార్యక్రమాల అమలు**
**-ముదిగొండ మండలం యడవల్లి గ్రామంలో శ్రీ యోగానంద లక్ష్మీనరసింహస్వామి దేవాలయం పునర్నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన డిప్యూటీ సి.ఎం.**













**ముదిగొండ, మే 28:** సూర్య మేజర్ న్యూస్:
శ్రీ యోగానంద లక్ష్మీనరసింహస్వామి దేవాలయ అభివృద్ధి పనులు సకాలంలో పూర్తి చేయాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు అన్నారు. బుధవారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు, ముదిగొండ మండలం యడవల్లి గ్రామంలో శ్రీ యోగా నంద లక్ష్మీనరసింహస్వామి దేవాలయం పునర్నిర్మాణ పనులకు, వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ దశాబ్దాల కాలంగా ప్రజలు ఆరాధ్య దైవంగా శ్రీ యోగా నంద లక్ష్మీ నరసింహ స్వామిని కొలుస్తున్నారని తెలిపారు. దేవాలయంలో ఉన్న ఉత్సవ విగ్రహాలను గ్రామంలోని దేవాలయంలో నిత్య పూజ నిమిత్తం ఉంచి కళ్యాణ సమయంలో తీసుకొని వచ్చేవారని డిప్యూటీ సీఎం తెలిపారు. శ్రీ యోగానంద లక్ష్మీ నరసింహస్వామి ఆశీర్వాదంతో తన ఎన్నికల ప్రచారం ప్రారంభమయిందని, ఆ స్వామి వారి ఆశీస్సులతో నేడు ఆలయ అభివృద్ధికి 4 కోట్ల 74 లక్షల 50 వేల రూపాయలను ప్రభుత్వంచే మంజూరు చేయించడం జరిగిందని అన్నారు. దేవాలయంకు కేటాయించిన అభివృద్ధి నిధులు పూర్తి స్థాయిలో సద్వినియోగం కావాలని, ఆలయ పునర్నిర్మాణం పనులు సకాలంలో నాణ్యతతో పూర్తి కావాలని, స్వామి ఆశీస్సులు ప్రజలకు ఉండాలని ప్రార్థిస్తూ యాగం నిర్వహించామని అన్నారు. వాతావరణ శాఖ సూచనల ప్రకారం వర్షాభావ పరిస్థితులు ఉన్నాయని తెలుపగా అధికారులు కొంత ఆందోళన చెందినప్పటికీ, దేవుని కార్యక్రమానికి ఆటంకాలు ఆ స్వామి తొలగిస్తారని భావించామని, అదే విధంగా నేడు వర్షం లేదని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా దేవాలయాల అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. భగవంతుని ఆశీర్వాదంతో ఋతుపవనాలు ముందస్తుగా వచ్చాయని తెలిపారు. ప్రజల సమగ్ర అభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపట్టామని అన్నారు .మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఆరోగ్య శ్రీ పరిమితి 10 లక్షలకు పెంపు, రేషన్ కార్డు ద్వారా సన్న బియ్యం సరఫరా, రాజీవ్ యువ వికాసం క్రింద స్వయం ఉపాధి యూనిట్లు, ఇందిరా మహిళా శక్తి క్రింద మహిళలకు వడ్డీ లేని రుణాలు, 22 వేల కోట్లతో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం, 12 వేల 500 కోట్లతో ఇందిరా సౌర గిరి జల వికాసం పథకాలు చేపట్టామని అన్నారు.రైతులకు 2 లక్షల రుణమాఫీ, రైతు భరోసా 12 వేల రూపాయలు పెంచి అమలు చేస్తున్నామని, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా క్రింద కూలీలకు 12 వేల రూపాయలు అందిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, రాష్ట్ర హస్తకళల అభివృద్ధి సంస్థ చైర్మన్ నాయుడు సత్యనారాయణ, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



# త్రీ టౌన్ ప్రాంతంలో ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు



**ఖమ్మం (సూర్య బ్యూరో):**
తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు , విశ్వవిఖ్యాత , నటసార్వభౌమ , నటరత్న , పద్మశ్రీ , డాక్టర్ నందమూరి తారకరామారావు 102వ జయంతి సందర్భంగా త్రీ టౌన్ ఏరియా కాల్వఓడ్డ లో ఉన్న ఎన్ టి రామారావు విగ్రహానికి పూలమాలు వేసి ఘనంగా నివాళు లర్పించారు . తెలుగుజాతి గర్వించదగ్గ మహనీయుడు , సమాజమే దేవాలయం , ప్రజలే దేవుళ్లు అనే నినాదాన్ని శ్వాసగా చేసుకొని తెలుగు ప్రజల ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటిచెప్పిన మహనీయుడు అని కొనియాడారు . ఈ కార్యక్రమంలో బాతరాజు కనకయ్య , కందిబండ నరసరావు , కొడగంటి ఆంజనేయులు , ఓర్స్ కృష్ణ , జయరాం , కుసుమ రాము మరియు ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు .

# జీవో నెం. 82పై అనుమానాలను నివృత్తి చేయండి

**-25 శాతం ఖాళీలను ఫ్యాక్స్ ఉద్యోగులతో భర్తీ చేయాలి**
**-ఏఐసిబిఎఫ్ కార్యదర్శి కెవిఎస్ రవికుమార్**



**ఖమ్మం సూర్య టౌన్ న్యూస్ :**
జీవో నెం. 82పై అనుమానాలను నివృత్తి చేసిన తర్వాతే బదిలీల ప్రక్రియను చేపట్టాలని ఏఐసిబిఎఫ్ ప్రధాన కార్యదర్శి కెవిఎస్ రవికుమార్ డిమాండ్ చేశారు. డిసిసిబి ఖాళీల్లో 25 శాతం ఫ్యాక్స్ ఉద్యోగులతో భర్తీ చేయాలని ఆయన కోరారు. తెలంగాణ ఫ్యాక్స్ ఎంప్లాయిూస్ యూనియన్ ఖమ్మం జిల్లా కమిటీ సమావేశం బుధవారం డిసిసిబి కార్యాలయంలో జరిగింది. జిల్లా అధ్యక్షులు ఎం. శ్రీనివాసరెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో కెవిఎస్ రవికుమార్ మాట్లాడుతూ జీవో నెం. 44ను సవరిస్తూ తీసుకువచ్చిన జీవో నెం. 82పై పలు అనుమానాలు ఉన్నాయని వాటిని నివృత్తి చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. హడావుడిగా అమలు చేస్తే ఆందోళన తప్పదని ఆయన హెచ్చరించారు. సీనియారిటీ ఆధారంగా ఐబిపిఎస్ పరీక్షలు లేకుండానే ఫ్యాక్స్ ఉద్యోగులతో ఖాళీలను భర్తీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. సహకార సంఘాల్లో 2019 తర్వాత చేరి ఉద్యోగులుగా కొనసాగుతున్న వారికి జీవో నెం. 44ను అమలు చేయడం ఎంతో అవసరమన్నారు. సహకార సంఘాల్లో ఖాళీగాఉన్న పోస్టులను పదోన్నతుల ద్వారా భర్తీ చేయాలని రవికుమార్ కోరారు. పిఏసిఎస్ లలో పనిచేస్తున్న సిబ్బందికి హెల్త్ ఇన్సూరెన్స్, టర్మ్ ఇన్సూరెన్స్ లను ఎలాంటి షరతులు లేకుండా అమలు చేయాలన్నారు. సహకార సంఘాల్లో పనిచేస్తున్న ఉద్యోగల సమస్యలను చర్చించి దశల వారీ ఆందోళన చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు. ఈ సమావేశంలో ఫ్యాక్స్ ఎంప్లాయిూసయూనియన్ రాష్ట్ర డిప్యూటీ ప్రధాన కార్యదర్శి విప్పా శ్రీనివాసరావు, రఘురాం, మోటపోతుల రామకృష్ణ, సంఘ బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.

**నూతన కమిటీ ఎన్నిక : :**
తెలంగాణ రాష్ట్ర ఫ్యాక్స్ ఎంప్లాయిూస్ యూనియన్ నూతన కమిటీని బుధవారం ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా ఎం. శ్రీనివాసరెడ్డి, ప్రధానకార్యదర్శి బొంత వీరబాబు, ఉపాధ్యక్షులు నలజాల రాంబాబు, ఉండేటి దాసు, కోశాధికారిగా వనమా మల్లికార్జున్, మహిళా ప్రతినిధులుగా మిరియాల నాగలక్ష్మి, కొమ్ము వెంకటరమణ ఎన్నికయ్యారు.